స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 125 | బుధవారం, సెప్టెంబర్ 23, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 125 | WEDNESDAY, SEPTEMBER 23, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## రామగిరి మండలంలో క్షేత్రస్థాయి భూ సమస్యల పరిశీలన

• జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

2 లో..

### దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

• ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు నిరంతరం ప్రభుత్వం కృషి • వారి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం • అట్రాసిటీ బాధితులకు గ్రీన్ చానల్ ద్వారా సాయం • బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా నిధులు • సకాలంలో పరిహారం, పునరావాసానికి చర్యలు • బడ్జెట్‌లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు • అణిచివేతపై రాజకీయాలకు అతీతంగా పోరాడుదాం • కేసులు ఎక్కువగా నమోదవుతున్న 73 గ్రామాలపై నిఘా పెట్టాలి • అట్రాసిటీ, నిఘా, పర్యవేక్షణ కమిటీ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 22 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీల సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవం, పౌరహక్కుల పరిరక్షణే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేవలం పథకాల కేటాయింపులతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, స్థిరమైన ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధించి సమాజంలో గుణాత్మక మార్పు వస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అణచివేతను, వివక్షను పూర్తిగా రూపుమాపేందుకు రాజకీయ విభేధాలను పక్కనబెట్టి అందరూ ఒకే వేదికపైకి వచ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద బాధితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని బడ్జెట్ కేటాయింపులతో ముడిపెట్టకుండా వెంటనే విడుదల చేసేందుకు 'గ్రీన్ చానల్' ద్వారా నిధులు కేటాయించాలని, సకాలంలో ఆర్థిక సహాయం, పునరావాసం దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం-1989 అమలు తీరుతెన్నులపై ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ కీలకమైన సమీక్ష సమావేశం నిర్వహించింది. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, న్యాయస్థానాల్లో విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న ఆర్థిక సహాయం, పునరావాస చర్యలను మిగతా 2లో..




## తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలి

• ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష • నిర్మిత ప్రాంతాల్లో రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్, విద్యుత్, తాగునీటి సరఫరా లైన్ల మార్పుపై సూచన

2 లో..





### ఆదిలాబాద్ రిమ్స్‌లో

# అగ్ని ప్రమాదం

• నిమిషాల్లోనే వార్డు అంతా కమ్ముకున్న దట్టమైన పొగ • బిడ్డలను ఎత్తుకుని పరుగులు తీసిన తండ్రులు, సహాయకులు • మిగిలిన వారిని పక్క వార్డులు, సమీప ఆస్పత్రులకు తరలింపు • అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణకు నిపుణులతో కమిటీ • పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం: మంత్రి దామోదర • ఘటనపై సీఎం విచారం.. నివేదిక సమర్పించాలని ఆదేశం

**ఏసీ పేలి ముగ్గురు నవజాత శిశువుల మృతి**

**మరికొంతమంది పరిస్థితి విషయం**

ఆదిలాబాద్, సెప్టెంబరు 22 (వార్త వేదిక సూర్య):

ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆస్పత్రిలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. వార్డులోని ఏసీ పేలి భారీ శబ్దం! వార్డంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి! ఈ ప్రమాదంలో వెంటిలేటర్‌పై ఉన్న.. ఇచ్చోడకు చెందిన సలీమ్ కుమార్తె, ఐదు రోజుల నవజాత శిశువు కన్నుమూసింది. అనంతరం, చికిత్స పొందుతూ మరో ముగ్గురు పసిపాపలు మరణించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. రిమ్స్ ఆస్పత్రి ఎస్ఎన్‌సీయూలో ఏసీ పేలడంతో చోటుచేసుకున్న విషాదమిది! అప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలకు తోడు దట్టమైన పొగ కారణంగా ఊపిరాడకపోవడంతో పసిపిల్లలు మృత్యువాత పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎస్ఎన్‌సీయూ అంటే ప్రత్యేక నవజాత శిశువుల విభాగం. అంటే, నెలలు నిండక ముందే జన్మించడం, పుట్టుకతోనే కొన్ని రకాల మిగతా 2లో..

### నేడు, రేపు

# అత్యంత భారీ వర్షాలు

• 8 జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ • అధికారులూ.. అప్రమత్తంగా ఉండండి • అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబరు 22 (వార్త వేదిక సూర్య):

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా బుధ, గురువారాల్లో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, అలాగే ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో కూడా భారీ వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని పేర్కొంటూ.. వాటికి ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇక,



గురువారం కూడా ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి , మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, ఈ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కాగా, ఈ నెల 26 వరకు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. మరోవైపు.. గడిచిన మిగతా 2లో..

# నిమ్స్ వైద్యుడికి ఆదాయానికి మించిన ఆస్తులు



### అదనపు సూపరింటెండెంట్ అక్రమాస్తులు రూ.100 కోట్లుకు పైనే..?

• హైరైజ్ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీల్లో 3 ఫ్లాట్లు • మణికొండ, కూకట్‌పల్లిల్లో మరో 5 ఫ్లాట్లు • తెలంగాణ, ఏపీల్లో 5 ఇళ్ల స్థలాలు • పలువురికి అప్పులుగా రూ.1.33 కోట్లు • ఇంట్లో 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు • జాగ్వార్‌తో పాటు నాలుగు ఖరీదైన కార్లు • ఏసీబీ సోదాల్లో వెల్లడి.. • డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబరు 22 (వార్త వేదిక సూర్య):

లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీల్లో ఫ్లాట్లు, అవిగాక పలు అపార్ట్‌మెంట్లలో మరిన్ని ఫ్లాట్లు, స్థలాలు, ఆర్థిక సంస్థల్లో భారీ పెట్టుబడులు, ఖరీదైన కార్లు.. ఓ వైద్యాధికారి ఆస్తుల జాబితా ఇది. వాటి విలువ రూ.100 కోట్లపైనే. నిమ్స్ అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ కార్యాలయంతో పాటు నివాసాల్లో సోదాలు జరిపినప్పుడు ఏసీబీ అధికారులు కనుగొన్న ఆస్తుల వివరాలు ఇవి. ఈ నేపథ్యంలో, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో లక్ష్మీభాస్కర్‌ను అరెస్టు చేశారు. మంగళవారం ఏసీబీ అధికారులు ఎర్రగడ్డలోని ఆయన నివాసంతోపాటు బంధువులు, స్నేహితులు, బినామీలు, ఇతర సన్నిహితులకు చెందిన మరో ఏడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీ భాస్కర్ అక్రమార్జనకు సంబంధించిన వివరాలు భారీగా బయటపడ్డాయి. అక్రమార్జనలో ఎక్కువ భాగాన్ని ఇళ్లు, స్థలాల కొనుగోలు వంటి స్థిరాస్తుల రూపంలోకి మళ్లించడంతో పాటు.. అప్పులు ఇచ్చారని, ఆర్థిక సంస్థల్లో పెట్టుబడులు పెట్టారని ఏసీబీ విచారణలో వెల్లడైంది. జాగ్వార్‌తో పాటు ఖరీదైన కార్లు అతడి వద్ద ఉన్నాయని తెలిసింది. అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపే లక్ష్మీభాస్కర్ అక్రమాలపై ఇటీవలే విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందచేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఏసీబీ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. సోదాల వివరాలను ఏసీబీ డైరక్టర్ జనరల్ చారుసిన్హా ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. నానక్‌రాంగూడలోని హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీలో నాలుగు బెడ్‌రూంల మిగతా 2లో..



## టీజేజేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా చేరాల రవీందర్

• జర్నలిస్టులకు గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీలు ఇవ్వాలి • రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్

మంథని, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ) విస్తరణలో భాగంగా పలు జిల్లాల నూతన అధ్యక్ష, కార్యవర్గాలను రాష్ట్ర కమిటీ ప్రకటించింది. మిగతా 2లో..

### 32 ఏళ్ల ప్రజాసేవా అనుభవానికి

# మరో బాధ్యత



• మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి పేదలు, బాధితులకు అండగా నిలుస్తా • హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా డా.చిలకల శ్రీనివాస్ యాదవ్

చౌటుప్పల్, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):

గత 32 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలందిస్తూ వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన ప్రముఖ విద్యావేత్త, ప్రజా ఉద్యమ నేత డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్‌కు మరో కీలక బాధ్యత లభించింది. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, సామాన్యులు మరియు బాధితులకు అండగా నిలవాలనే ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించిన Human Rights Protection Council of India (HRPCI) National Chairman తల్లూరి ప్రసన్న కుమార్, డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్‌ను తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఈ బాధ్యత తనకు పదవి కంటే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం, బాధ్యత అని పేర్కొన్నారు. "32 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవ చేస్తూ ప్రజలతో నాకు ఏర్పడిన అనుబంధాన్ని ఇకపై మరింత మిగతా 2లో..



### గోదావరి పుష్కరాల ఏర్పాట్లు

# వేగవంతం చేయాలి

• ఆలయ అభివృద్ధికి రూ.200 కోట్లు • రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు • బాలలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేసి, వచ్చే ఏప్రిల్ నాటికి



### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

# రాంచందర్‌రావు అరెస్టు

• జూరాలకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు • పోలీసు వాహనానికి అడ్డుపడిన కార్యకర్తలు • 44వ నెంబర్ జాతీయ రహదారిపై రాస్తారోకో

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 22 (వార్త వేదిక సూర్య):

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచం దర్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం జూరాల ప్రాజెక్ట్ వద్ద ఆందోళన చేపట్టిన రైతులను కలిసేందుకు వెళ్తున్న ఆయనను మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం గొల్లపల్లి సమీపంలోని ఓ హోటల్ వద్ద అడ్డుకున్నారు. ఆయనతో పాటు, బీజేపీ, కిసాన్‌మోర్చా నాయకులను అరెస్టు చేసి, జడ్చర్ల సమీపంలోని జిల్లా పోలీసు శిక్షణ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 125
బుధవారం 23 సెప్టెంబర్, 2026

# నేడు, రేపు అత్యంత భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం నాగారం (తౌరమామిడి)లో 5.6 సెం.మీ, నిజామాబాద్ జిల్లా బాల్కొండలో 4 సెం.మీ, డొంకేశ్వర్‌లో 2.5 సెం.మీ, ఏర్గట్లలో 2.48 సెం.మీ, మగ్గిడిలో 2.13సెం.మీ, నల్లగొండ జిల్లా గుండ్లపల్లిలో 2.6 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెంలో పిడుగుపాటుకు మహిళ మృతి చెందింది. సింగరి పద్మ (45) వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లగా.. వర్షం రావడంతో ఓ చెట్టు కింద నిలబడింది. సమీపంలో పిడుగు పడడంతో ప్రాణాలు కోల్పోయింది. కాగా, హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో అనేక ప్రాంతాల్లో రహదారులు ముంపునకు గురై.. వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. హిమాయత్‌నగర్ విఠల్‌వాడిలో 3.2, కూకట్‌పల్లి హైదర్‌నగర్‌లో 2.8 సెం.మీ వర్షం కురిసింది. ఖైరతాబాద్, పంజాగుట్ట, లకిడీకపూల్, మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో ట్రాఫిక్ జాంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల పట్ల పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఽధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లు సమన్వయంతో పని చేస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో వెంటనే సిబ్బంది, యంత్రాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.

# నిమ్స్ వైద్యుడికి ఆదాయాకి మించిన ఆస్తులు

(మొదటి పేజీ తరువాయి)



ఫ్లాట్, కూకట్‌పల్లిలోని ఓ హైరైజ్ గేటెడ్ కమ్యూనిటీలో 2 ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు, మణికొండ, పేట్‌బషీరాబాద్, కూకట్‌పల్లిలో 5 డబల్‌బెడ్ రూమ్ ఫ్లాట్లు, యాదాద్రి, నందిగామ, శామీర్‌పేటలో 4 ఇళ్ల స్థలాలు, విశాఖపట్నంలో 800 గజాల ఇంటి స్థలం వంటి స్థిరాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. లక్ష్మీ భాస్కర్ బ్యాంకు ఖాతాల్లో రూ.41 లక్షల నగదు ఉంది. పోస్టాఫీసు, మ్యూచువల్ ఫండ్స్, ప్రైవేట్ ఆర్థిక సంస్థల్లో ఆయన రూ.76.55 లక్షల పెట్టుబడులు పెట్టారు. ఇంట్లో 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయి. జాగ్వార్‌తో పాటు నాలుగు ఖరీదైన కార్లు, రాయల్ ఎన్‌ఫీల్డ్, యాక్టివా, యమహాతో పాటు నాలుగు ద్విచక్ర వాహనాలు, ఇంట్లో రూ.5లక్షల విలువైన గృహోపకరణాలను గుర్తించామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు లక్ష్మీభాస్కర్ రూ.1.30కోట్లు పెట్టుబడి పెట్టారని, పలువురికి రూ.1.33 కోట్లు చేతి అప్పులుగా ఇచ్చారని, ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల విలువ డాక్యుమెంట్ల ప్రకారం రూ.6.13 కోట్లుగా ఉందని, మార్కెట్ విలువ రూ.100కోట్లు పైన ఉండవచ్చని అధికారులు వెల్లడించారు.

**నిమ్స్‌లో కీలక బాధ్యతల్లో..**

డాక్టర్ లక్ష్మీ భాస్కర్ ప్రస్థానం నిమ్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మొదలైంది. గత ఫిబ్రవరిలో హెచ్‌ఓడీగా పదోన్నతి పొందారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాహుల్ దేవ్‌రాజ్ గత నెలలో లక్ష్మీభాస్కర్‌ను హెచ్‌ఓడీ బాధ్యతల నుంచి తొలగించారు. లక్ష్మీభాస్కర్ ఏళ్ల తరబడి కీలకమైన పరిపాలన విభాగంలో ఉంటూ, పలు అక్రమాలకు పాల్పడుతున్నారని గతంలోనే విమర్శలు వచ్చాయి. 2003లో డాక్టర్ లక్ష్మీభాస్కర్ ఒక రోగి వద్ద నుంచి డబ్బులు తీసుకుంటుండగా నాటి నిమ్స్ డైరక్టర్ కాకర్ల సుబ్బారావు స్వయంగా పట్టుకుని సస్పెండ్ చేశారని, తర్వాత ఉద్యోగం నుంచి కూడా తొలగించారని నిమ్స్ వర్గాల ద్వారా తెలుస్తోంది. 2006లో నాటి ముఖ్యమంత్రికి సన్నిహితుడైన నాయకుడి ద్వారా సిఫారసు చేయించుకుని లక్ష్మీభాస్కర్ మళ్లీ నిమ్స్‌లో ఉద్యోగంలో చేరారని సమాచారం. అప్పటి నుంచి పరిపాలన విభాగాన్ని ఆయన వదలలేదు. అన్‌స్కిల్డ్ కార్మికుల నియామకాల్లో లక్ష్మీ భాస్కర్ చేతివాటం చూపినట్లుగా విజిలెన్స్ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. స్కిల్డ్ వర్కర్ల నియామకాల్లోనూ పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేశారని, వీటిలో వాటాలు చాలా మందికి వెళ్లాయని విజిలెన్స్ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. లక్ష్మీభాస్కర్ రోజుకో కారులో ఆస్పత్రికి వచ్చేవారని, ఆ కార్లు ఇతర రాష్ట్రాలకు చెందినవిగా తేలిందని, ఈ కోణంలోనూ ఏసీబీ, విజిలెన్స్ విచారణ సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

# దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ముఖ్యమంత్రి సమీక్షిం చారు. కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానాలు, మొబైల్ కోర్టుల పనితీరుతోపాటు చట్టంపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చివరిసారిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కసారి కూడా సమావేశం నిర్వహించకపోవడం శోచనీయ మని అన్నారు. ఈ సమీక్ష జరగడం, దళిత, గిరిజన వర్గాల భద్రత, సంక్షేమం పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న ఉన్నతమైన ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు క్రమంగా తగ్గుముఖం పట్టాయని అధికారులు సమావేశంలో వెల్లడించారు. అయిన ప్పటికీ.. కొన్ని నిర్దిష్ట జిల్లాల్లో, ప్రధానంగా 73 గ్రామాల్లో కేసుల తీవ్రత ఎక్కువగా నమోదవు తోందని ముఖ్యమంత్రికి ప్రాథమిక నివేదిక సమ ర్పించారు. దీంతో.. ఆయా గ్రామాలపై పోలీసు విభాగం ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు కూడా క్రమం తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. ఇటీవల జరిగిన షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడ నర్సుపై హత్యాచారం కేసులను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించి.. బాధిత కుటుంబాలకు వేగవంతంగా న్యాయం చేయాలన్నారు. దళితులు, గిరిజనులను కాంగ్రెస్ ఎల్లప్పుడూ సొంత బిడ్డల్లా ఆదరించిందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గతంలో పేదలకు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములకు పట్టాలు అందిం చారని, ఆ స్ఫూర్తితోనే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా దామాషా ప్రకారమే ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. గృహ నిర్మాణంలో విప్లవాత్మక మార్పుగా రాష్ట్రంలో 16 శాతం ఉన్న ఎస్సీ జనాభాకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రికార్డు స్థాయిలో 31 శాతం లబ్ధి చేకూర్చామని తెలి పారు. అదేవిధంగా 10 శాతం ఉన్న ఎస్టీ జనాభాకు 17 శాతం ఇళ్లను కేటాయించామన్నారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు 3.48కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, తద్వా రా దళిత, గిరిజన, ఆదివాసీ కుటుంబాలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.సంక్షేమ హాస్టళ్లకు నిరం తర నిధులు.. విద్య ఒక్కటే మానవ జీవితాలను పూర్తిగా మార్చగలదని, సామాజిక అసమానతలకు, అణిచివేత రుగ్మతలకు చదువే శాశ్వత పరిష్కారమని సీఎం రేవంత్ అన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలను ఉన్నతవిద్య వైపు నడిపించేందుకు రాష్ట్రంలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న27.5 లక్ష ల మంది విద్యార్థులకు నిత్యం నాణ్యమైన అల్పాహా రం అందిస్తున్నామని చెప్పారు. పిల్లలను కేవలం చదువుకే పరిమితంచేయకుండా.. క్రీడలు, ఇతర రంగాల్లో ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచిం చారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉండే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా ప్రతి నెలా మొదటి వారంలోనే కాస్మొటిక్, మెస్ చార్జీలు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్య పదవులు ఇచ్చామని, స్పీకర్, ఉపముఖ్యమంత్రి, ముగ్గురు మంత్రులు, ప్రభుత్వ విప్‌లుగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి దేవాలయం.. శిల్ప, వాస్తు కళను పరిశీలించి, అవి ప్రతిబింబించేలా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి గారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు నిర్మించే ప్రాంతాల్లో ఉన్న విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహం మార్పు, రహదారుల మళ్లింపు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి సరఫరా లైన్ల మార్పు అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆయా అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న ముఖ్య మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించాలని, ఆ రహదారులను సమీప జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా పనులు చేపడితే, అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విద్యుత్, ఆర్ అండ్ బీ, తాగునీటి సరఫరా, నీటి పారుదల శాఖ అధికారులు సమావేశమై బీఎస్ఎన్ఎల్ అధికారులతో చర్చించి, ఏకకాలంలో పనులు సాగేలా చూడాలని సూచించారు. ప్రస్తుత అవసరాలనే కాకుండా భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించుకొని పనులు ముందుకు సాగేలా చూడాలని సూచించారు. వాగులు, ఇతర నీటి ప్రవాహాలను మళ్లించాల్సి వస్తే, విమానాశ్రయాల ప్రాంగణం లేదా సమీపంలో చెరువులను నిర్మించి, అక్కడి నుంచి ప్రవాహాలను మళ్లించేలా చూడాలని చెప్పారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండడంతో పాటు సమీపంలోని ముఖ్య రహదారులకు అనుసంధానించేలా ఉండాలని, నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలతో పాటు ఢిల్లీ తెలంగాణ భవన్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రి గారు సమావేశంలో పరిశీలించారు. ప్రతి నిర్మాణంలోనూ తెలంగాణ సంస్కృతి, శిల్ప, వాస్తు కళలకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. పలు ఆకృతులకు సంబంధించి ముఖ్యమంత్రి గారు మార్పులను సూచించారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపిలు వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి విప్ బీర్ల ఐలయ్య, సీఎస్ సంజయ్ జాజుతో పాటు సంబంధిత ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టీజేజేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా చేరాల రవీందర్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా చేరాల రవీందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాల అధ్యక్షులు మరియు నాలుగు ప్రధాన కార్యదర్శులను ప్రకటించారు. మహబూబబాద్ జిల్లా అధ్యక్షుడిగా తక్కళ్లపల్లి శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మందుల బాలకృష్ణ నియామకం కాగా.. భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండం నాగరాజు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖాజా గౌస్ ఉద్దీన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనగందుల సతీష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాయికిని జనార్ధన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ మాట్లాడుతూ.. సమాజ సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు తగిన గుర్తింపు, న్యాయం జరగడం లేదన్నారు. వివిధ రంగాలకు శాసనమండలిలో ప్రాతినిధ్యం ఉన్నట్లుగానే, జర్నలిస్టుల సమస్యలపై శాసనమండలిలో గళం వినిపించేందుకు వీలుగా గవర్నర్ కోటాలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ సాధనే లక్ష్యంగా జర్నలిస్టులందరూ టీజేజేఏసీ ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. త్వరలో హైదరాబాద్ వేదికగా నిర్వహించ తలపెట్టిన జర్నలిస్టుల సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తనపై నమ్మకంతో పెద్దపల్లి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర చైర్మన్ తొగరి కరుణాకర్ రాష్ట్ర నాయకత్వానికి చేరాల రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# రామగిరి మండలంలో క్షేత్రస్థాయి భూ సమస్యల పరిశీలన

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహ ర్ష పర్యటించి క్షేత్రస్థాయి భూ సమస్యలను పరిశీలించారు. మంగళ వారం రామగిరి మండలంలోని ఉప్పట్ల కేసరం గ్రామంలోని భూము లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. అనంతరం రామగి రి మండలంలోని రాజాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములుతో కలిసి భూ నిర్వాసితు లతో సమావేశమై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ ఉప్పట్ల కేసారం సర్వే నంబర్ 35 లోని ప్రభుత్వ భూమి స్థలాన్ని పరిశీలించామని, ప్రభుత్వ భూమికి సంబంధించి రి కార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసు కుంటామని తెలిపారు. బుధవారం పేటకు సంబంధించి సింగరేణి సంస్థ భూసేకరణలో భాగంగా ప్రాజెక్ట్ రిపోర్టు అందజేయడం జరి గిందన్నారు. రైతుల అభ్యంతరా లు, వారి అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే భూ సేకర ణ పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో డిసిపి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, తహసిల్దార్ సుమన్,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్‌లో అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

అనారోగ్య సమస్యలతో ఉన్నవారిని ఇక్కడ ఉంచి చికిత్స అందిస్తారు. ఇలా, 27 మంది నవజాత శిశువులు సోమవారం అర్ధరాత్రి రిమ్స్ ఎస్ఎన్‌సీయూ విభాగంలో ఉన్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏసీ పేలడంతో అగ్ని ప్రమాదం జరిగింది. ఆ విభాగంలో ఒక్కసారిగా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. కరెం టు సరఫరా నిలిచిపోవడంతో చీకటి అలముకుంది. తండ్రులు, సహాయకులు, వైద్య సిబ్బందిలో ఆందోళన. తమ తమ బిడ్డలను ఎత్తుకుని కొంతమంది శిశువుల తండ్రులు, సహాయకులు బయటకు పరుగులు తీశారు. ఘటనతో అప్రమత్తమైన రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పిల్లల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది అక్కడికి చేరుకుని శిశువులను రక్షించే ప్రయత్నాలు చేశారు. మంటలు మిగతా వార్డులకు వ్యాపించకుండా అగ్నిమాపక శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. 108తోపాటు అక్కడే ఉండే ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు తక్షణమే స్పందించి అద్దాలను పగులకొట్టి పసివాళ్ల ప్రాణాలను కాపాడారు. వెంటిలేటర్లపై ఉన్న నలుగురితోపాటు మిగిలిన నవజాత శిశువులను వెంటనే పక్క వార్డులకు, అక్కడి నుంచి సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలించారు. వీరిలో ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని గిన్నెర గ్రామానికి చెందిన కుమ్ర శేఖుబాయి, దినేశ్‌ల కుమార్తె స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందగా.. ఉట్నూర్‌కు చెందిన సమీన్ కూతురు నిజామాబాద్‌కు తరలిస్తుండగా మరణించింది. అలాగే, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేర్‌లో చికిత్స పొందుతూ నిర్మల్ జిల్లాకు చెందిన నవజాత శిశువు సభా పర్వీన్ మృతి చెందింది. ఆమెను మెరుగైన చికిత్స కోసం మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో రిమ్స్ నుంచి మా తా శిశు కేర్ సెంటర్‌కు తీసుకొచ్చారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుం డడంతో పిడియాట్రిక్ వైద్యులు డాక్టర్ కన్నయ్య ఆధ్వర్యంలో చికిత్స అందించా రు. ఎలాంటి స్పందన లేకపోవడంతో డాక్టర్లు శత విధాల ప్రయత్నించా రు. అయినా, ఫలితం లేకపోవడంతో ఉదయం 8 గంటలకు నవజాత శిశువు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కన్నయ్య మాట్లాడుతూ.. నెలలు నిండకముందే శిశువు జన్మించిందని, ఇలాంటి వారిలో శ్వాసకోస ఇబ్బందులు ఉంటాయని చెప్పారు. చాలా ప్రయత్నాలు చేసినా పాపను కాపాడలేకపోయామన్నారు.

**సమగ్ర విచారణ జరిపిస్తాం: మంత్రి దామోదర**

రిమ్స్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఇందు కు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రమాదానికి దారితీ సిన కారణాలు, భద్రతా, నిర్వహణ లోపాలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను కమిటీ పరిశీలిస్తుందని తెలి పారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం లేదా బాధ్యతా రాహిత్యం బయటపడినా, ని బంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఆయన.. అగ్ని ప్రమాదం జరిగిన నవజాత శిశు వార్డును పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "సోమవారం రాత్రి 11:40 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రాథమిక విచారణలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్‌లో మంటలు చెలరేగి, ఏసీకి సంబంధించిన ప్లాస్టిక్ భాగాలు కాలిపోవడంతో దట్టమైన పొగ వ్యాపించినట్లు అధికారులు గుర్తించారు. సమగ్ర విచారణ అనంతరం పూర్తి స్పష్టత వస్తుంది" అని తెలిపారు.

**ఘటనపై సీఎం రేవంత్ విచారం**

హైదరాబాద్: రిమ్స్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. ఘటనలో నలుగురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

# 32 ఏళ్ల ప్రజాసేవా అనుభవానికి మరో బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతమైన ప్రజాసేవకు ఉపయోగించాలనుకుంటున్నా ను. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, బాధితు ల సమస్యల పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.

**పేదవాడి సమస్యకు కూడా ప్రాధాన్యత**

పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, వృ ద్ధులు, వితంతువులు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమ స్యలను తన దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజ లు తమ సమస్యకు సంబంధించిన పత్రాలు, ఆధారాలతో తన ను సంప్రదిస్తే, సంబంధిత ప్రభుత్వ శాఖలు మరియు అధికా రుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, అవసరమైన సందర్భాల్లో చట్టబద్ధమైన పరిష్కార మార్గంలో బాధితులకు సహకరిస్తానని చెప్పారు. "ఎవరికి అన్యాయం జరిగినా వారు ఒంటరిగా ఉన్నామనే భావన కలగకూడదు. వారి సమస్యను వినడం, సరైన అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, చట్టబద్ధమైన పరిష్కారం కోసం కృషి చేయడం నా బాధ్యతగా భావిస్తాను" అని డాక్టర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

**పైరవీలు కాదు లంచాలు కాదు చట్టబద్ధమైన మార్గమే**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అనవసరమైన పైరవీలు, లంచాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని, అందుబాటులో ఉన్న ఆధారాలతో సమస్యను తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. "ప్రజల పక్షాన నిలబడటం అంటే ఎవరి మీదైనా ఆరోపణలు చేయడం కాదు. నిజానిజాలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, చట్టబద్ధమైన మార్గంలో పరిష్కారం కోసం కృషి చేయడం." అని ఆయన పేర్కొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రానికి తరలించారు. రాష్ట్ర అధ్యక్షుడిని పోలీసు వాహనంలో తీసుకెళ్తుండగా బీజేపీ శ్రేణులు అడ్డుకు న్నారు. అరెస్టుకు నిరసనగా 44వ నెంబరు జాతీయ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ క్రమంలో రాంచంద ర్‌రావును జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు పోలీసులు నానా పాట్లు పడ్డారు. పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తే.. బీజేపీ నాయ కులు, కార్యకర్తలు ఆందోళన చేపడ్తారన్న అను మానంతో జాతీయరహదారి మీదుగా కాకుండా గొల్లపల్లి నుంచి కోడ్గల్ వరకు వెళ్లారు. ఆ తర్వాత ఆయనను జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి తర లించేందుకు వెళ్లిన దారిలోనే తిరిగి వచ్చి పోలే పల్లి వరకు వచ్చి, మాచారం మీదుగా తరలించారు. దీంతో రాంచందర్‌రావును ఎక్కడికి తరలిస్తున్నారో పార్టీ నాయకుల కు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి చేరుకున్న తర్వాత అరెస్టు అయిన వారి వివరాలను నమోదు చేసుకుని, సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ నాయకులు శాంతకుమార్, మాజీ ఎమ్మెల్యే గువ్వలబాలరాజు, శ్రీవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీని వాస్‌రెడ్డి, ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, బాలాత్రిపురసుందరి, సాహితీరెడ్డి, నాగరాజు, అమర్‌నాథ్‌గౌడ్, దిలీప్‌కుమార్, నవీన్ ఉన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. కాళేశ్వరంలోని దేవస్థానం ఈవో కార్యాలయంలో మంగళవా రం ఆయన రెవెన్యూ, పోలీస్, అటవీ, దేవాదాయ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పీఆర్, విద్యుత్తు, ఆర్ డబ్ల్యూ ఎఎస్, ఆర్టీసీ శా ఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నిర్ణీత గడువులో గా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీపడ రాదని స్పష్టం చేశారు. దేవుడి నిధుల వినియోగంలో పారదర్శ కత, జవాబుదారీతనం ఉండాలని అధికారులను ఆదేశించా రు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్ల అంచనా వ్య యంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు. కాళేశ్వరం క్షేత్రానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పుష్కరాల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనులకు అవసరమైన మట్టి సేకరణతో పాటు ఇతర అనుమ తుల ప్రక్రియను అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని కోరారు. పనుల ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంజినీరింగ్ అధికారులు కాళేశ్వరంలోనే ఉంటూ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిని కాటారం సబ్ కలెక్టర్ గౌరవ్ శర్మ ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైన సమన్వయం చేయాలని సూచిం చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు సమన్వ యంతో పనిచేసి కాళేశ్వరం క్షేత్ర ప్రాశస్త్యాన్ని మరింత పెంచా లని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. అంతకు ముందు ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. అంతరం ఈ ఓ కార్యాలయంలో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పను లను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర డైరెక్టర్ దం డు రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, దేవాల య శిల్పి స్థపతి బాలసుబ్రహ్మణ్యం, దేవాలయ చైర్మన్ మోహ న్ శర్మ, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతగాని తిరు మల, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, దేవస్థానం డైరెక్ట ర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాదాయ, ఇరిగేషన్, పంచా యతి రాజ్, విద్యుత్, ఆర్‌అండ్‌బి, ప్రణాళిక, ఆర్కి టెక్చర్ సూ ర్య నారాయణ మూర్తి, సర్పంచ్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

**బాలలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు**

శ్రీ ఆదిముక్తీశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు కాళే శ్వరం విచ్చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ ధార్మిక సలహాదారు గోవిందహరి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



# రంగారెడ్డి



## హనుమాన్‌నగర్‌లో 80 మందికి ఎన్‌సీడీ స్క్రీనింగ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :
అసంక్రమణీయ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ముందస్తుగా వ్యాధులను గుర్తించేందుకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్‌లో ఎన్‌సీడీ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 30 ఏళ్లు పైబడిన 80 మందికి పైగా ప్రజలకు రక్తంలో చక్కెర, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు వంటి అసంక్రమణీయ వ్యాధులు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు లేకుండానే ఉండే అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. డా. గడ్డె చేతన్, ఏఎన్ఎం అండాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్--రాజేంద్రనగర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొని ప్రజలకు ఎన్‌సీడీలపై అవగాహన కల్పించారు. 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఆలస్యం చేయకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు.

## మైలర్‌దేవ్‌పల్లిలో గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైలర్‌దేవ్‌పల్లి సర్కిల్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. పద్మశాలిపురం, మధుబన్ కాలనీ, అర్జున్ బస్తీ, ఎన్టీఆర్ నగర్, బుద్వేల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులనుఎమ్మెల్యేఅభినందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :



సెక్రటేరియట్ కాలనీలోని గోల్డెన్ టెంపుల్ సమీపంలోని శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలమూరు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యులు చంద్రకాంత్ గౌడ్, బబ్లు, శ్రీనివాస్ చారి, ఆదిత్య, పుప్పాల శ్రీనివాస్ రావు, కిరణ్ కుమార్, గోవింద్, వల్లభనేని శ్రీనివాసరావు, అందె లక్ష్మణ్ రావు, రమేష్, మన్మధ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికి గణనాధుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల సందర్భంగా శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ వల్లపు మురళి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్ గారు జి ఎస్ కల్లేపల్లి రాజు అంబానగర్ అధ్యక్షులు కొండా కిషోర్ గౌడ్ వల్లపు కృష్ణమూర్తి మంద వెంకటస్వామి. చింతకింది మల్లేష్, ఒగ్గు శ్రీధర్ . గబ్బెట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కిస్మత్‌పూర్‌లో ఘనంగా వినాయక ఉత్సవాలు



పలు మండపాలను సందర్శించిన మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. డివిజన్‌లోని పలు వినాయక మండపాలను కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడు నీరుడు శేఖర్ ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. వినాయక ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, సేవాభావాన్ని పెంపొందించేలా నిర్వహించాలని శేఖర్ ముదిరాజ్ అన్నారు.

ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులు, యువత, మహిళలు, భక్తులను ఆయన అభినం దించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని, కిస్మత్‌పూర్ మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించి నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమాల్లో బీజేపీ సీనియర్ నాయకులు పవన్ సాయి, సాయి యాదవ్, ఈగ లక్ష్మణ్, కిరణ్ ముదిరాజ్, గణేష్, వెంకటేశ్, నవీన్, మల్లేష్, హరీష్‌తో పాటు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక యువత, భక్తులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా మాడిపెల్లి శంకర్, జక్కని అనంతము జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22(వార్త వేదిక సూర్య)
మాడిపెల్లి శంకర్, జక్కని అనంతము పుట్టినరోజు వేడుకలను స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద మురళి మాట్లాడుతూ..మాడిపెల్లి శంకర్, జక్కని అనంతము ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకల నాగేందర్, ఎస్.బి. సంఘీవర్, లింగమయ్య యాదవ్, సంజీవరావు, గోవింద్ సోమాని, యెనిశెట్టి చంద్రమౌళి, సుధాకర్ రావు, సాదినేని నవీన్ కుమార్, కాసుల సురేందర్ రావు, ముకుంద్ రెడ్డి, కరణం చంద్రశేఖర్ రావు, అంజయ్య, శివ ప్రసాద్, నరసింహ గౌడ్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు - రాజేష్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... 2028 లో తిరిగి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బాధ్యతలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక సాయి, విజయ్, పంపరి యాదగిరి, యాదిరెడ్డి, బాలాజి, అశ్విన్, సాగర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐపై చార్జీలు ఉపసంహరించాలి

- పన్నులు, చార్జీల పేరుతో సామాన్యులపై భారాలు మోపొద్దు
-కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలి
-- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :
యూపీఐ చెల్లింపులపై చార్జీలు విధించే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సీపీఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయ త్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం నుంచి వై జంక్షన్ వరకు నల్ల దుస్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటీ నరసింహ మాట్లాడుతూ.. యూపీఐ చెల్లింపులను ప్రోత్సహించే సమయంలో ఎలాంటి చార్జీలు ఉండవని ప్రజలకు చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు చార్జీల విధింపుపై నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. యూపీఐపై చార్జీలు విధిస్తే వ్యాపారులు ఆ భారాన్ని వినియోగదారులపై మోపే అవకాశం ఉందని, తద్వారా నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యూపీఐ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నప్పుడు ప్రజల సౌకర్యార్థం చార్జీల భారాన్ని ప్రభుత్వం ఎందుకు భరించలేకపోతుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు వంటి ప్రజా సేవలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. సేవా రంగాలను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రజలు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఛాయాదేవి, సీనియర్ నాయకులు ప్రేమ్ పావని, జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు బి.వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనంపల్లి జైపాల్ రెడ్డి, మారగోని ప్రవీణ్ కుమార్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రమోహన్ గౌడ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నేర్లకంటి శ్రీకాంత్, పడాల నళిని, కాంపల్లి శ్రీనివాస్, ఉమర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :
మహేశ్వరం మండలం బాలాపూర్‌లో బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ స్వామి ఆలయ నమూనాలో సుందరంగా తీర్చిదిద్దిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నమూనాను పరిశీలించిన ఆయన మండపం ఏర్పాట్లను, ఉత్సవ సమితి సభ్యుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి, మైలార్ దేవ్‌పల్లి డివిజన్, శంషాబాద్ మున్సిపల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయినేని చంద్రకాంత రావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి.

కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య) :
వివేక నంద నగర్ డివిజన్ యువ నాయకుడు ఎన్ చంద్రకాంతరావు జన్మదినం సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చంద్రకాంత రావు కి శాలువా తో సన్మానం చేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జె పురంధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రకాంతరావు ఇలాంటి జన్మదిన వేడుకలు 100 వసంతాలు జరుపుకోవాలని దీవిస్తూ ప్రజలలో ఎల్లవేళలా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ ఉండాలని, వారికి భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉండాలని ఎల్లప్పుడూ ప్రజలతో కలిసిమెలిసి చిరునవ్వుతో ఉండాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సూర్యనారాయణ, నాని, సంజీవరెడ్డి తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

### భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్. చలపతిరావు.

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య) :
శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వాటర్ వర్క్స్ సమీపంలో టాటా మ్యాజిక్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్. చలపతిరావు ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు. ఈ సందర్భంగా కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పుల్లయ్య పటేల్ చలపతిరావు ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు చలపతిరావు ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకుంటున్నానని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు కాలనీల్లో ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుల్ల సోమయ్య పటేల్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగరావు, నరేష్ , జానయ్య, మహిపాల్, గుద్దేటి వెంకన్న పటేల్, ప్రశాంత్ రెడ్డి, అశోక్ పటేల్, యాకయ్య పటేల్, ఉపేందర్ పటేల్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ ఏటా 25 రకాల మిఠాయిలతో.. సిద్ధి వినాయక సంఘం

సంగారెడ్డి,(గుమ్మడిదల) వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 22:



గుమ్మడిదల శ్రీ సిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో 25వ వార్షిక అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 2002లో ప్రారంభమైన అన్నప్రసాద సేవ 25వ ఏటలోకి అడుగుపెట్టిన సందర్భంగా 25 రకాల మిఠాయిలతో ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 25 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం భక్తులను పంక్తుల్లో కూర్చోబెట్టి అరటాకుల్లో భోజనం వడ్డించారు. భక్తి, సేవాభావంతో కొనసాగుతున్న ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పూజ్యపాదులు శ్రీ రాజయోగి వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆశీస్సులు అందించారు. 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు భక్తులను ఆకట్టుకున్నాయి.

## సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట

### రూ.2,75,116 లక్షలకు దక్కించుకున్న కూరుకోండల శ్రీనివాస్.

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలోగల సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ. 2,75,116 లక్షలకు కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ మండపం వద్ద నుండి సన్నాయి వాయిద్యాలతో కాలనీవాసులు అందరు కలిసి ఉత్సాహపరితంగా జై గణేష్ అంటూ నినాదాలు చేస్తూ వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 125
బుధవారం 23 సెప్టెంబర్ 2026



## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జన వేడుకలు

### పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :

గణనాథుని నిమజ్జనోత్సవానికి తరలివస్తున్న భక్తులకు ఉప్పరపల్లి చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరుసగా ఐదేళ్లుగా భక్తులకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు."స్వాగతం... సుస్వాగతం" అంటూ భక్తులను ఆహ్వానిస్తూ నిమజ్జన వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రతి ఏడాది భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ, ఐక్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విట్టల్, కీర్తి శీను, మల్లేష్ చారి, మోహన్ రెడ్డి, అశోక్ రెడ్డి, యంపల్లి ప్రశాంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విజయ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, భాష, చంద్ర గౌడ్, మైచరణ్ గౌడ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

### భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన ఎస్. వెంకటేష్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు. వినాయక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండపాలను సందర్శించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీవాసులతో కలిసి భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వెంకటేష్‌కు ఘన స్వాగతం పలికారు.ప్రజలు, భక్తులు సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు. గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో వినాయక మండపాల కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

మంథని, సెప్టెంబర్ -22( వార్త వేదిక సూర్య )

మంథని 108 అంబులెన్స్ ను పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అంబులెన్స్ లోని పరికరాలను, మెడిసిన్ ను పరిశీలించారు. అత్యవసర సేవల సమయంలో అప్రమత్తంగా ఉండి సకాలంలో అత్యవసర సేవలు అందించాలని కోరారు. మంథని 108 అంబులెన్స్ రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి తో పాటు పైలట్ హబీబ్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను నిరోధించి పర్యావరణాన్ని కాపాడాలి

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సురేష్

మంథని, సెప్టెంబర్ -22 ( వార్త వేదిక సూర్య)

మంథని మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిషేధం అంటూ మున్సిపల్ అధికారులు పెద్ద ఎత్తున పేపర్ ప్రకటనలు,ఫ్లెక్సీ లు బ్యానర్లు కట్టి చేతులు దులుపుకుంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి మారలేదు. మంథని కూరగాయల మార్కెట్, కిరాణా, బేకరీ ల్లో ప్రధాన బజార్లలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వాడకం యథేచ్ఛగా సాగుతోంది.

పురపాలక సంఘం మంథని పేరుతో "ప్లాస్టిక్ కవర్స్ నిషేధము పై అవగాహన కార్యక్రమం" అంటూ మున్సిపాలిటీ ముందు భారీ బ్యానర్ పెట్టారు తప్ప, ఒక్క దుకాణం పై కూడా దాడులు చేయడం లేదు , జరిమానాలు విధించడం లేదు. గతంలో మాత్రం చెత్త నిషేదం అంటూ గరిబోళ్ల షాప్ ల ముందు చిన్న చిత్తూ కాగితం ఉన్న కూడా రెండు నుండి మూడు వేల రూపాయలు ఫైన్ వేసిన మున్సిపాలిటీ అధికారులు ఇప్పుడు ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించే వారికి ఎందుకు జరిమానా విధించడం లేదు

పండ్లు, కూరగాయలు, మాంసం దుకాణాల్లో 75 మైక్రాన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నాయి. నిషేధం కేవలం ఫ్లెక్సీలకే పరిమితమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వదిలి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణానికి హాని చేయని నూలు సంచులు, జూట్ బ్యాగ్ లు కాగితపు సంచుల వాడకాన్ని ప్రచారం లోకి తీసుకురావాలని కిరాణా బేకరీ,కూరగాయల మార్కెట్లో తనిఖీలు చేసి ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని పట్టణ ప్రజల తో పాటు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేస్తున్నారు.

## గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, సెప్టెంబర్ -22 ( వార్త వేదిక సూర్య )

గణపతి నవరాత్రోత్సవాల్లో బాగంగా మంథని పట్టణంలోని పలు వీధుల్లో కొలువైన గణనాథులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆదిదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని గాంధీ చౌక్, రాణి రుద్రమదేవి టీం, గరుడ యూత్, త్రిశూల్ యూత్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, భగత్ నగర్ యూత్, శ్రీరామ కాలనీ తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన గణనాథులను దర్శించుకున్నారు. ఆదిదేవుడి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు.

# జన్మదినం సందర్భంగా రక్తదానం

### సేవా దృక్పథాన్ని చాటిన బండారు యాదగిరి
### - జన్మదినం సందర్భంగా భారీగా తరలివచ్చిన జర్నలిస్టులు
### - అభినందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు



సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య సెప్టెంబర్ 22 :

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి యు డబ్ల్యు జే- ఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి ఐబీలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది.సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్ తదితరులు రక్తదాన శిబిరం నిర్వహణను అభినందించారు.ఈ సందర్భంగా బండారు యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందన్నారు. గ్రామీణ జర్నలిస్టుల బస్‌పాస్‌లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మార్గనిర్దేశంలో శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఫైసల్ మాట్లాడుతూ సంగారెడ్డితో పాటు పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, ఆందోల్, హత్నూర, నారాయణఖేడ్ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు తరలివచ్చారని పేర్కొన్నారు. వార్తా సేకరణతో పాటు సామాజిక సేవలోనూ జర్నలిస్టులు ముందుండాలని అన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రీహరి, బీజేపీ సీనియర్ నేత జగన్ యాదగిరిని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మల్లేష్, కిషోర్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉలువల రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చవాన్, కోశాధికారి లక్ష్మణ్, సిరి దినపత్రిక సీఈవో శివశంకరరావు, రథసారథి దినపత్రిక సీఈవో సంతోష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు దేవిడ్, రాజు, దొంతి మహేష్, పరంజ్యోతి, దయానంద్, డి. శ్రీకాంత్, నవీన్ కుమార్ బండారు రాజు,పాల్గొన్నారు.

సదాశివపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు హాజీ, పటాన్‌చెరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, పుల్కల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు శివన్న జైన్, ఇర్షన్, జరా సంఘం మహేష్‌తో పాటు కొంపల్లి విద్యాసాగర్, మ్యాడమ్ రాధాకిషన్, పుల్లూరి ప్రకాష్, కుందారం రాజయ్య, మనోహర్, ఆమెటి మహేందర్, దాచేపల్లి రవీందర్, పుర్ర రాములు, జోగన్నగారి యాదగిరి, సాహితీ స్కూల్ రవికుమార్

బుస్సా శ్రీనివాస్, రాచర్ల ప్రసాద్, కె.చంద్రశేఖర్, మాణిక్ ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆమెటి కృష్ణ, సదాశివపేట జయరాములు గుప్తా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కూన వేణు యాదగిరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జర్పుల భధ్యా నాయక్ తండ్రి సోమ్లా నాయక్ మృతి

### భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్
### కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా



దేవరకొండ సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య):-

చందంపేట మండలం అచ్చంపేట పట్టి గ్రామపంచాయతీ పరిధిలోని సంధ్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జర్పుల భధ్యా నాయక్ తండ్రి మాజీ వార్డు మెంబర్ సోమ్లా నాయక్ మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం సంధ్య తండాలోని వారి నివాసానికి చేరుకున్నారు

ఈ సందర్భంగా సోమ్లా నాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల భధ్యా నాయక్ గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కష్ట సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని, ఎలాంటి అవసరం వచ్చినా తోడుగా నిలుస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ భరోసా ఇచ్చారు

సోమ్లా నాయక్ మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు మృతుడి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరుకున్నారు.

పలువురు నాయకులు, కార్యకర్తల హాజరు

ఈ కార్యక్రమంలో ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఏడుపుల గోవిందు యాదవ్, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, వాంకునావత్ బిక్కు నాయక్, సాదిక్, గోసుల అనంతగిరి, లచ్చిరాం నాయక్, రంగయ్య గౌడ్, మహాలక్ష్మయ్య, మున్నయ్య యాదవ్, ఉమామహేశ్వర్, వంశీ, కరిమోద్దీన్, రామకృష్ణ, శ్రీను తదితరులతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎలిశేట్టి అంజయ్య మృతి చాలా బాధాకరం : కేతావత్ బీల్యా నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య):-

చింతపల్లి మండల పరిధిలోని రాయిని గూడెం గ్రామానికి చెందిన ఎలిశేట్టీ అంజయ్య మృతి చెందిన విషయం తెలియడంతో వారి నివాసానికి వెళ్లి అంజయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హరిక్రిష్ణ, వెంకటేష్, శ్రీకాంత్, నర్సింహ, శేఖర్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన వడిత్య రమేష్



దేవరకొండ సెప్టెంబర్ 22( వార్త వేదిక సూర్య):-

నేరడగొమ్మ మండలం కొత్తపల్లి గ్రామంలో కొలువైన శ్రీ గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ నాయక్ .అనంతరం వద్య రమేష్ నాయక్ గారిని గణనాధుని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. బి .ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి .ఆర్.ఎస్ పార్టీ మండల మాజీ అధ్యకులు లోకసాని తిరుపతయ్య కేతావత్ పుల్ సింగ్ ,నరసింహ, కృష్ణయ్య, గన్నయ్య, యాదగిరి, ఇద్దయ్య గౌడ్, కోటయ్య ,వార్డు సభ్యులు ఇద్దయ్య ,కృష్ణ ,అంజి గడ్డం రమేష్ యాదవ్ అనిల్, వినోద్, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు. శ్రీ గణనాధుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము

# వినాయకుని అనుగ్రహం పొందాలి



### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య ):-

ప్రతిఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు నిండాలని, ఆ గణనాథుని దివ్య అనుగ్రహం అందరిపై ఉండాలని బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ఆకాంక్షించారు.

డిండి మండల పరిధిలోని తవ్వకలాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండా, నెలబండ తండాలతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర మండపాలను నేనావత్ కిషన్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగించి సకల విజయాలను ప్రసాదించే లంబోధరుని ఆశీస్సులు ప్రజలందరికీ లభించాలి. ఆధ్యాత్మిక భావన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది" అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు తండా ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు






## ఘనంగా వేదమంత్రాలతో గణనాధుని శోభయాత్ర

### ఆలయ అర్చకులు పల్లి రామ్

మంథని, సెప్టెంబర్ -22 ( వార్త వేదిక సూర్య )

మంథని పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ మహా గణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా వినాయక ఊరేగింపు కార్యక్రమం భక్తులను ఎంతో ఆకర్షించింది. వేద పఠనం, భక్తి పాటలతో కొనసాగిన ఈ కార్యక్రమం వేద పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఊరేగింపులో వేద విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా విరసిల్లుతున్న మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథనిలో చూడముచ్చటగా నవరాత్రి ఉత్సవములు నిర్వహించడం అందరిని ఆకట్టుకుంది. గణపతి నిమర్జనం ఊరేగింపులో మహిళా భక్తులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మహావాది విజయ్ కుమార్, మహావాది శివ, ఆలయ అర్చకులు పల్లి రాము, వేద పాఠశాల విద్యార్థులు కౌండిన్య, చైతన్య, శ్రీనందన్, దేవిశ్రీ ప్రసాద్, సుమేద, శివ అభినవ శర్మ, శ్రీవత్సవ, అశ్విన్, అభిరామ్ పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 22(వార్త వేదిక సూర్య)

నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవకై పనిచేస్తూ ఎప్పుడూ ఎ ఆపదా వచ్చిన నేనున్నానంటూ యువ నాయకురాలు సీతాఫాల్మండి డివిజన్ మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమె నివాసంలో యువకులు మేకల మహేష్, తెలుగు శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలసి శాలవతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేకల మహేష్ మాట్లాడుతూ..మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటూ ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాక్షించారు.

## చిలుకూరులో 25వ సంవత్సరం ఉషోదయ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు

మొయినాబాద్ మున్సిపాలిటీ (వార్తా వేదిక సూర్య)



25 వ సంవత్సరం ఉషోదయ సంఘం బొద్రాయి చిలుకూరులో 25వ సంవత్సరం పూర్తి చేసుకున్న గణనాథుడు అందులో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని మంగళవారం జొన్నాడ యాదయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 25వ ఏటలోకి అడుగుపెట్టిన సందర్భంగా వచ్చిన భక్తులకు మిఠాయి పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 25 ఏళ్లుగా సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్న గణనాథుడు అందులో భాగంగా భక్తులను సన్మానించారు భోజనం వడ్డించారు. భక్తి, సేవాభావంతో కొనసాగుతున్న ఈ అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు చదువు శ్రీలత రామ్ చందర్దిరాజ్ ముదిరాజ్ , జగపతి, శిరీష కిరణ్, యాదగిరి , ఉషోదయ సంఘం అధ్యక్షులు రామకృష్ణ సంఘ సభ్యులు

ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు ఆశీస్సులు అందించారు. 25వ సంవత్సరం పురస్కరించుకుని నిర్వాహకులు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు భక్తులను ఆకట్టుకున్నాయి.

## చిలుకూరు హనుమాన్ దేవాలయ గణనాథుడి ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట.

### లిరూ.1,01000 లక్ష వెయ్యి రూపాయలకు దక్కించుకున్న వడ్ల కృష్ణ చారి .

మొయినాబాద్ , సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):

మండల పరిధిలోని చిలుకూరు హనుమాన్ దేవాలయంఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ.1,0,1000 లక్ష వెయ్యి రూపాయలకు

వడ్ల కృష్ణ చారి కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. వడ్ల కృష్ణాచారి కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ మండపం వద్ద నుండి సన్నాయి వాయిద్యాలతో కాలనీవాసులు అందరు కలిసి ఉత్సాహపరితంగా

గల్లి గల్లి తిరిగినావు రామం భజే నీ గల్లి కోస్తున్నా ము

రామంభజై గణేష్ మహారాజ్ కి జై అంటూ

నినాదాలు చేస్తూ ఇందుకు సాగారు . ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# నాగర్‌కర్నూల్



## కొడదాల బుచ్చి రాములుకు లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ ఆర్థిక సాయం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య )

శ్రీలంకలోని నెగోంబోలో నవంబర్ 19 నుండి 23 వరకు జరగనున్న "2వ సౌత్ ఏషియన్ పారా త్రో బాల్ ఛాంపియన్‌షిప్" కు భారత జట్టు (టీమ్ ఇండియా) తరపున ఎంపికైన నల్గొండ మండలం లోని చందనపల్లి గ్రామానికి చెందిన జూనియర్ అడ్వకేట్, అంతర్జాతీయ క్రీడాకారుడు కొడదాల బుచ్చి రాములు కు లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన 5 వ సౌత్ జోన్ పారా త్రో బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు సిల్వర్ మెడల్ సాధించడంలో బుచ్చి రాములు కీలక పాత్ర పోషించి భారత జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ ప్రతినిధులు మాట్లాడుతూ.. పరిమిత వనరులు, దివ్యాంగత్వాన్ని జయించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, నల్గొండ జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్న బుచ్చి రాములును అభినందించారు. వారి క్రీడా ప్రయాణానికి, శ్రీలంక పర్యటన ఖర్చులకు చేయూతగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని పతకాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ అధ్యక్షుడు మారం వెంకట్ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్ల అంజిరెడ్డి, కోశాధికారి జె. భాస్కర్ రెడ్డి, జోనల్ ఛైర్‌పర్సన్ ప్రాజ్ఞణ రెడ్డి, మాజీ గవర్నర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ లయన్ సభ్యులు కట్టా అనంత రెడ్డి, కీసరి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్, అలుగుబెల్లి ఆదిరెడ్డి, పాదం శ్రీనివాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఆయుష్ శాఖ సేవలను గ్రామీణ స్థాయిలో విస్తృతపరచాలి

**ఆయుష్ శాఖ రాష్ట్ర రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవి నాయక్**

**సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని సోలోమని కి ఘన సన్మానం**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య )



ఆయుష్ శాఖ సేవలను గ్రామీణ స్థాయిలో విస్తృతపరచాలని ఆయుష్ శాఖ రాష్ట్ర రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవి నాయక్ అన్నారు. ధన్వంతరి జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయుష్ శాఖ కార్యాలయంలో ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హెర్బల్ గార్డెన్ లో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా ఉన్న రోగాలను నయం చేసేందుకు ఆయుష్ శాఖలోని ఆయుర్వేదము యునాని,హోమియో ద్వారా చేసే సేవలను ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ సందర్భంగా శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని సోలోమని ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయుష్ శాఖను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుచిత, డిపిఎం కే కళ్యాణ్, ఫార్మసిస్టులు భుజంగరావు, విజయలక్ష్మి, మెర్సీ, యోగా ఇన్స్ట్రక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువ ఆపద మిత్రలు పోలీస్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలకు సహాయకులుగా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**యువ ఆపద మిత్ర ఫస్ట్ బ్యాచ్ శిక్షణ ముగింపు**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య )




12 వ బెటాలియన్ అన్నేపర్తిలో కమాండెంట్ కె.బి. రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఆపద మిత్ర ఫస్ట్ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణలో బాయ్స్ 30, గర్ల్స్ 68 మొత్తం 98 మంది యువ ఆపద మిత్రలు పాల్గొన్నారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం అందించడం, అత్యవసర రక్షణ చర్యలు చేపట్టడంపై ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది శిక్షణ ఇచ్చారు. యువతకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు అవసరమైన రక్షణ పరికరాలు, కిట్లను సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల సమయంలో యువ ఆపద మిత్రలు పోలీస్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలకు సహాయకులుగా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఎం. గౌతమ్ రెడ్డి,అడిషనల్ కమాండెంట్ యల్.నాగేశ్వర రావు అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న,ఆర్ఐ రవీందర్,ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు,ఎస్.డి.ఆర్.ఎఫ్ అధికారులు, సిబ్బంది, యువ ఆపద మిత్రలు పాల్గొన్నారు.

## నేనావత్ దస్రు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**నష్టపరిహారం అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ సెప్టెంబర్ 22: (వార్త వేదిక సూర్య ):-

చందంపేట మండలం బుడ్డోనితండా గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేనావత్ దస్రుఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు

ఈ సందర్భంగా మృతుడు నేనావత్ దస్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బాలు నాయక్ భరోసా ఇచ్చారు.

నష్టపరిహారం కోసం విద్యుత్ శాఖ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే

విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన నేనావత్ దస్రు కుటుంబానికి నష్టపరిహారం అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ గారితో ఎమ్మెల్యే బాలు నాయక్ ఫోన్‌లో మాట్లాడారు కుటుంబానికి త్వరగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. కుటుంబానికి అందే నష్టపరిహారం మృతుడి పిల్లల భవిష్యత్తుకు, వారి చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పిల్లల చదువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందించేందుకు కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

కుటుంబానికి అండగా ఉంటాశీ

అనుకోని ప్రమాదంలో నేనావత్ దస్రును కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. మృతుడి కుటుంబానికి ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ, తాము అండగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, ఏడుపుల గోవిందు యాదవ్, దొండేటి మల్లారెడ్డి, కిన్నెర హరికృష్ణ, మూడావత్ లాల్ సింగ్, వాంకునావత్ బిక్కు నాయక్, రంగయ్య గౌడ్, మూడావత్ బాలు, నేనావత్ సురేష్, లచ్చిరాం నాయక్, మున్నయ్య యాదవ్, ఉమామహేశ్వర్ తదితరులతో పాటు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ**

**శోభ యాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ డైవర్షన్**

**డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు**

**విగ్రహాల ఎత్తును బట్టి ప్రత్యేక నిమజ్జన మార్గాలు**

**1000 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు**

**జిల్లా వ్యాప్తంగా 6184 విగ్రహాల ఏర్పాటు**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు, ఇతర భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు.గణేష్ విగ్రహాల ఎత్తును బట్టి ప్రత్యేక నిమజ్జన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.నిమజ్జన సమయంలో భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖ సూచించిన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. గణేష్ శోభాయాత్ర జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసి తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు ముందుగానే తమ విగ్రహాల ఎత్తును పరిశీలించుకుని, నిర్దేశించిన నిమజ్జన ప్రదేశాలకు అనుగుణంగా రూట్ ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్. ఓ. బి) ఉన్నందున, 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న గణేష్ విగ్రహాలను ఈ సంవత్సరం 14 వ మైలు, హాలియా వైపు అనుమతించబడదని ఎస్పీ తెలిపారు.

**విగ్రహాల ఎత్తును బట్టి నిమజ్జన మార్గాలు**

**10 అడుగుల ఎత్తు లోపు ఉన్న విగ్రహాలు :**

బతుకమ్మ కుంట / వల్లభరావు చెరువులో నిమజ్జనం చేసుకోవాలని, 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలు : క్లాక్ టవర్, రామగిరి, పానగల్ ఫ్లైఓవర్, తిప్పర్తి, వేములపల్లి మార్గం ద్వారా వేములపల్లి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశంలో నిమజ్జనం చేసుకోవాలని ఎస్పీ చెప్పారు.

**నిమజ్జన భద్రత కోసం 1000 మంది సిబ్బంది**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఎస్పీ పర్యవేక్షణలో ఒక ఏఎస్పీ , ఆడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 23 మంది సీఐలు, 60 మంది ఎస్సైలు, 850 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుల్స్, హోంగార్డులు, బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్, ఏ.ర్ సిబ్బంది స్పెషల్ పార్టీ తో కలిపి మొత్తం 1000 బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

**సిసిటివి కెమెరాల పర్యవేక్షణ లో శోభ యాత్ర**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ, దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుందని ఆయన అన్నారు.

**నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి**

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెరువు,భీమ సముద్రం,14 వ మైలు రాయి, వేములపల్లి సాగర్ కెనాల్, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్, ఎడమ కాలువ కొత్త బ్రిడ్జి దయ్యాలగండి, అడవిదేవులపల్లి, దేవరకొండ కొండబీమనపల్లి, డిండి, పెద్ద మునిగల్ సాగర్ బ్యాక్ వాటర్ వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారని ఎస్పీ తెలిపారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్‌లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

**పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్**

నిమజ్జనం రోజున జిల్లా కేంద్రంలోని ప్రజలకు,వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం పూల్ చౌరస్తా, 1 టౌన్ పోలీస్, క్లాక్ టవర్, పుల్లా రెడ్డి సెంటర్, రామాలయం, చందమామ టవర్, పానగల్ గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.

**23 వ తేదీ బుధవారం రోజున బారి వాహనాలు వెళ్లే మార్గాలు.**

హలియ – దేవరకొండ నుంచి హైదరాబాద్ కు వెళ్ళే వాహనదారులు జె ఎం గౌడ్ ఎక్స్ రోడ్డు, ఈద్గా వయా మునుగోడు బై పాస్ గిరిక బావి గూడెం, ఐటీ టవర్ మీదిగా మళ్ళించనున్నట్లు ఆయన తెలిపారు.

మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్, నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనున్నారు. హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనున్నారు. హైదరాబాద్ నుంచి హలియ – దేవరకొండ కు వెళ్ళే వాహనదారులు ఐటీ హబ్ మునుగోడు బై పాస్, ఈద్గా వయా, జె ఎం గౌడ్ ఎక్స్ రోడ్డు మీదిగా మళ్ళించనున్నారు. దేవరకొండ నుంచి మిర్యాలగూడ వెళ్ళే వాహనదారులు డి.ఈ.ఓ ఆఫీసు నుంచి మళ్లించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

**ప్రజలు పాటించాల్సిన ముఖ్య నిబంధనలు**

డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు.

బాణాసంచా కాల్చరాదు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు; ఆల్కహాల్ మీటర్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తారు.

విగ్రహాలను తరలించే వాహనాలను ముందుగానే తనిఖీ చేయించుకోవాలి.

నిమజ్జన ప్రాంతాల్లో చిన్నపిల్లలను అనుమతించరాదు.

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు; షీ టీమ్స్ నిఘా కొనసాగుతుంది.

చిన్నపిల్లలు తప్పిపోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

నిమజ్జన సమయంలో సంయమనం పాటించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించరాదని ఎస్పీ సూచించారు. డీజేలు, అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్, బాణాసంచా తదితర నిబంధనలకు విరుద్ధమైన చర్యలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

"జీరో యాక్సిడెంట్ -- జీరో ఇన్సిడెంట్" లక్ష్యంతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్ నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 22 ( వార్తా వేదిక సూర్య ):-

గుడిపల్లి మండల పరిధిలోని గనిపల్లి గ్రామంలో వివిధ గణేష్ మండపాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్, అనంతరం స్థానిక కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షులు ఎలుగురి వల్లపు రెడ్డి, మాజీ సర్పంచ్ల పోరం అధ్యక్షులు అంజి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, మాజీ వైస్ ఎంపిపి అర్వపల్లి నర్సింహ, కౌన్సిలర్లు,పూలిజాల జాని,పొట్ట మదు,వార్డ్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## నాంపల్లి మండలంలో ఉరకుంట చెరువును పరిశీలించిన ఆర్డీవో

నాంపల్లి సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):

నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో ఉన్న ఉరకుంట చెరువును చందూరు ఆర్డీవో మేడమ్ పరిశీలించారు. రానున్న వినాయక చవితి నిమజ్జన వేడుకల నేపథ్యంలో, గణేష్ నిమజ్జన ప్రాంతాన్ని (+ఖుఅవంష్ట్ర ×ఒశీశ్రీ ×ఎఎవతీంఱశీఅ ాశీఱఅ్‌) వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

చెరువు వద్ద ఏర్పాట్లు, భద్రతా చర్యలు మరియు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మేడమ్‌తో పాటు తహశీల్దార్ మరియు జీపీవో (+ూ) తదితర అధికారులు పాల్గొన్నారు. నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

## దేవత్‌పల్లిలో లోకాయుక్త కేసుకు సంబంధించి సర్వే నంబర్ 111 పరిశీలన

నాంపల్లి సెప్టెంబర్ 22(వార్త వేదిక సూర్య):



నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని దేవత్‌పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 111 భూమిని చందూరు ఆర్డీవో మేడమ్ పరిశీలించారు. గౌరవనీయ లోకాయుక్త (ాశీఖఎబన్ఖ) కేసుకు సంబంధించి దాఖలైన ఫిర్యాదు నేపథ్యంలో, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఈ తనిఖీ చేపట్టారు.

ఈ పరిశీలనలో భాగంగా సదరు భూమికి సంబంధించిన భౌతిక స్థితిగతులను, రికార్డులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మేడమ్‌తో పాటు తహశీల్దార్, సర్వేయర్ మరియు జీపీవో (+ూ) తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. లోకాయుక్త కేసుకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించి తగు నివేదిక రూపొందించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

## పాలెం కళాశాలలో యోగా, మార్షల్ ఆర్ట్స్‌పై జాతీయ స్థాయి వర్క్‌షాప్

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 22



పాలెం, సెప్టెంబర్ 22: శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఆ సైన్స్ కళాశాల (అటానమస్), పాలెంలో శారీరక విద్య, ఆర్ట్స్ విభాగాలు, ఐక్యూఏసీ మరియు పతంజలి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో యోగా మరియు మార్షల్ ఆర్ట్స్‌పై ఒకరోజు జాతీయ స్థాయి వర్క్‌షాప్ను మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించడం, యోగాను నిత్య జీవితంలో భాగంగా చేసుకునేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ ఎంతో అవసరమని అన్నారు. నేటి విద్యార్థులు చదువుతోపాటు యోగా, వ్యాయామం, క్రీడలు మరియు ఆత్మరక్షణ శిక్షణకు కూడా సమయం కేటాయించాలని సూచించారు.

ఈ వర్క్‌షాప్‌లో ఆన్‌లైన్ ద్వారా 60 మంది, ప్రత్యక్షంగా 282 మంది అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు యోగా, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించడంతో పాటు నిపుణుల సూచనల మేరకు పలు అభ్యాసాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి డా. వి. శ్రీనివాసులు, కన్వీనర్, డా. కె. సుష్మా, ఐక్యూఏసీ సమన్వయకర్త మరియు ఆర్ట్స్ విభాగాల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు నాగలింగం, ప్రకాశ్ బాబుతో పాటు కళాశాల అధ్యాపకులు డా. డి. పద్మజ, డా. సి. నాగరాజు, రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు కూడా విద్యార్థులతో కలిసి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని వారిని ప్రోత్సహించారు.

వర్క్‌షాప్ సందర్భంగా యోగా ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనస్సు, మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మరక్షణ, ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చనే సందేశాన్ని నిపుణులు అందించారు. విద్యార్థుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యక్తిగత భద్రత మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. కళాశాల స్థాయిలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కు అధ్యాపకులు, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు, పతంజలి సేవా సమితి ప్రతినిధులకు కళాశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్చర్లలో వినాయక మండపాలను సందర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):



జడ్చర్ల పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి అభినందించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలంతా ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. పలు మండపాల వద్ద భక్తులు, నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 125
బుధవారం
23 సెప్టెంబర్ 2026



## జూరాల ఆయకట్టుకు నీటి కోసం బెంగళూరుకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల బృందం

### నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరనున్న ప్రజాప్రతినిధులు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):

జూరాల ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరేందుకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల బృందం మంగళవారం బెంగళూరుకు బయలుదేరింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఈ బృందంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్ ), ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బెంగళూరులో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసి నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాల ప్రాజెక్టుకు సాగునీటిని విడుదల చేయాల్సిన అవసరాన్ని వివరించనున్నట్లు ప్రజాప్రతినిధులు తెలిపారు. జూరాల ఆయకట్టు పరిధిలో ప్రస్తుతం పంటలకు నీటి అవసరం ఉందని, సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్లు పేర్కొన్నారు. నారాయణపూర్ నుంచి నీటి విడుదల జరిగితే జూరాల ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు తెలిపారు. రైతుల అవసరాలను కర్ణాటక ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నీటి విడుదలకు సహకరించాలని కోరనున్నట్లు వెల్లడించారు.

## జూరాల రైతుల వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకున్న పోలీసులు

### జడ్చర్ల వద్ద ఎన్. రామచందర్ రావును అదుపులోకి తీసుకోవడంపై బీజేపీ శ్రేణుల నిరసన





మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):

జూరాల ప్రాజెక్టు వద్ద నీటి సమస్యపై ఆందోళన చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంపై బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు రామచందర్ రావు జూరాల వైపు వెళ్తుండగా పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని వారు ఆరోపించారు. రైతుల కష్టాలను తెలుసుకోవడానికి వెళ్తున్న నాయకుడిని అడ్డుకోవాల్సిన అవసరం ఏమిటని బీజేపీ నేతలు ప్రశ్నించారు. రైతుల సాగునీటి సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జూరాల ఆయకట్టు రైతుల సమస్యలపై బీజేపీ నిరంతరం వారి పక్షాన నిలబడుతుందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సాగునీటి కోసం రైతుల తరఫున తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## జడ్చర్లలో గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు : ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):



జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. గతంలో ఇచ్చిన సూచనలు ఎంతవరకు అమలయ్యాయో పరిశీలించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. సాక్ష్యాధారాల సేకరణ, సాక్షుల వాంగ్మూలాలు, నిందితుల గుర్తింపు, చార్జ్‌షీట్ దాఖలు వంటి ప్రక్రియలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటిషన్లపై కూడా సత్వర విచారణ జరిపి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**గణేష్ నిమజ్జనంపై ప్రత్యేక దృష్టి**

గణేష్ నిమజ్జనం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాలను ముందుగానే పరిశీలించి కీలక కూడళ్ల వద్ద పోలీసు సిబ్బందిని మోహరించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శోభాయాత్రలు క్రమబద్ధంగా జరిగేలా చూడాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో లైటింగ్, బారికేడింగ్, క్రేన్ తదితర భద్రతా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించాలని తెలిపారు. అనుమతి లేని డీజేలు, అధిక శబ్దం, ప్రమాదకర విద్యుత్ వైరింగ్, నిబంధనలకు విరుద్ధమైన చర్యలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

**నేర నియంత్రణకు పటిష్ట చర్యలు**

జడ్చర్ల పట్టణ పరిధిలో నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి బీట్ పెట్రోలింగ్, రాత్రి గస్తీ, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని ఎస్పీ ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ.. ప్రజల భద్రత, నేర నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అన్నారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా ప్రతి అధికారి, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రవాణా శాఖ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### రికార్డులు, సిబ్బంది హాజరు పరిశీలన..
### దరఖాస్తుదారులతో నేరుగా వివరాల సేకరణ,
### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ పాటిల్



వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం, మల్కాపూర్ గేట్ సమీపంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్, అక్కడి పరిపాలనా వ్యవహారాలు, ప్రజలకు అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను కలెక్టర్ సందర్శించి, ఆయా విభాగాల్లో నిర్వహిస్తున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు, దరఖాస్తుల వివరాలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలను కూడా పరిశీలించారు.

సిబ్బంది విధులకు సకాలంలో హాజరై, సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను అనవసరంగా వేచి ఉండేలా చేయకుండా, వారి దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

తనిఖీలో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం కార్యాలయానికి వచ్చిన ఓ దరఖాస్తుదారుడితో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న తేదీ, దరఖాస్తు ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, రుసుముల చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు.

ఆన్‌లైన్‌లో నిర్దేశించిన దరఖాస్తు రుసుము మాత్రమే వసూలు చేస్తున్నారా? అదనంగా ఎలాంటి డబ్బులు చెల్లించాల్సి వస్తుందా? దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయింది? దరఖాస్తు ప్రక్రియలో అధికారులు లేదా సిబ్బంది నుంచి ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? వంటి అంశాలను దరఖాస్తుదారుడిని అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములు మాత్రమే వసూలు చేయాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారుడికి అవసరమైన సమాచారం స్పష్టంగా అందించి, సేవలను సులభతరం చేయాలని పేర్కొన్నారు.

రవాణా శాఖ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో సేవలు అందించాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల పనితీరు ప్రజలకు అందించే సేవల ఆధారంగానే అంచనా వేయబడుతుందని, అందువల్ల ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, సిబ్బంది హాజరు, ప్రజలకు సేవలందించే విధానం వంటి అంశాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

తనిఖీ సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పారదర్శకంగా, సమయపాలనతో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట.. జిల్లా రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రైతుల సూచనలను పరిశీలించి సాధ్యమైన మేరకు పరిష్కారం చూపాలి



### మేడిపూర్ చెరువుకు కేఎల్ఐ నీటి తరలింపుకు అవసరమైన భూసేకరణపై క్షేత్రస్థాయి పరిశీలన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులకు ఆదేశాలు,

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా

నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలం మేడిపూర్ గ్రామ శివారులో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (కేఎల్ఐ)లో భాగంగా 28వ ప్యాకేజీ డిస్ట్రిబ్యూషన్ కెనాల్ నుండి మేడిపూర్ చెరువుకు సాగునీటి అవసరాలకు కావలసిన నీటిని కాలువ ద్వారా తరలించేందుకు కావలసిన భూసేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం క్షేత్రస్థాయిలో అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు.

కేఎల్ఐ 28వ ప్యాకేజీలో భాగంగా ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి మేడిపూర్ చెరువుకు సాగునీటిని తరలించేందుకు ప్రతిపాదించిన మార్గాన్ని కలెక్టర్ పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి సుమారు ఒక కిలోమీటర్ మేర కాలువ ద్వారా నీటిని చెరువుకు తరలించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఇప్పటికే అధికారులు నిర్వహించిన సర్వేకు సంబంధించిన మ్యాప్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతిపాదిత కాలువ మార్గం, భూసేకరణకు అవసరమైన భూమి వివరాలు, చెరువుకు నీటిని తరలించే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. భూసేకరణకు సంబంధించి రైతులకు ఎదురయ్యే సమస్యలు, ప్రతిపాదిత మార్గం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా మేడిపూర్ గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రతిపాదిత కాలువ నిర్మాణం వల్ల వ్యవసాయ భూములకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున, కాలువకు బదులుగా పైపులైన్ ద్వారా నీటిని మేడిపూర్ చెరువుకు తరలించే అవకాశాన్ని పరిశీలించాలని రైతులు కలెక్టర్‌ను కోరారు.

రైతులు చేసిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. సాంకేతికంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన పరిష్కారం కనుగొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మేడిపూర్ గ్రామ ప్రజల తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువును నీటితో నింపేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెరువులోకి నీటిని తరలించిన అనంతరం అక్కడి నుండి నీటిని సమీపంలోని దుందుభి వాగులోకి తరలించేందుకు అనువైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

చెరువుకు నీటిని తరలించే విధానం, నీటి ప్రవాహం, భవిష్యత్తులో చెరువు నీటిని వినియోగించుకునే విధానం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలకు సాగునీరు, తాగునీటి అవసరాలు తీరేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మేడిపూర్ చెరువు పరిసర ప్రాంతాలను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువు సమీపంలో అనుమతులు లేకుండా మట్టిని చదును చేసిన ప్రాంతాన్ని గుర్తించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా చెరువు సమీపంలో అనధికారికంగా మట్టిని చదును చేసిన ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. చెరువు శిఖం భూములు, పరిసర ప్రాంతాలు ఆక్రమణలకు గురికాకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చెరువు భూములను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రామ ప్రజలకు, రైతులకు ఉపయోగపడే సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేఎల్ఐ పథకం ద్వారా అందుబాటులోకి వచ్చే నీటిని మేడిపూర్ గ్రామ తో పాటు ఇతర గ్రామాల అవసరాలకు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సాంకేతిక, పరిపాలనా అంశాలను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట కేఎల్ఐ భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ అరుణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, సంబంధిత తహసీల్దార్, గ్రామ సర్పంచ్ మల్లేష్, గ్రామ పెద్దలు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# గుడిసె జీవితానికి గుడ్‌బై.. ఇందిరమ్మ ఇంటితో కొత్త జీవితం

### రాజాపూర్‌లో 10 గ్రామాల 30 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ
### పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):

పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని 10 గ్రామాలకు చెందిన 30 మంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక గుడిసెల్లో, అద్దె ఇళ్లలో జీవిస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాసం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సొంతింటి కల నెరవేరడం ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.

అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులు నిర్మించుకునే ఇళ్లకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాజాపూర్ మండలంలోని అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనం అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇంటి పట్టాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ.. తమ సొంతింటి కల సాకారం చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# మహబూబ్‌నగర్



## మిషన్ భగీరథ కార్మికులు సిఐటియులో చేరిక

నాంపల్లి సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే సంఘం సిఐటియు అని కార్మికులు ఈరోజు లింగోటం లో మిషన్ భగీరథ కార్మికులు సిఐటియులో చేరడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం వెల్లదీస్తున్నారని కనీస వేతనం లేక కార్మికులు ఇబ్బందుల్లో కూరుకు పోతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు

కనీస వేతనం 28000 ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు వారి పిల్లల చదువుల కోసం కుటుంబం నడపటానికి చాలీచాలని వేతనాలతో కష్టాల్లో కోరికపోయారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ స్కానింగ్ లొకేషన్ సిస్టం కరెక్ట్ కాదని ఆయా సందర్భంలో వెళ్ళినప్పుడు సిగ్నల్ సరిగా లేకుంటే నెలలో రెండు రోజులు తొలగించి వేతనాలు ఇస్తున్నారని తీవ్ర ఆందోళన చెందారు ఆ సిస్టాన్ని తగ్గించి పూర్తిగా నెలరోజులు హాజరు శాతం వెయ్యాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ప్రమాదవశాత్తు ఏమన్నా కార్మికుడికి జరిగితే ప్రమాద బీమా సౌకర్యం లేదని తక్షణమే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నికరంగా నిక్కచ్చిగా సిఐటియు ఎల్లప్పుడూ పోరాటం చేస్తూ అండగా ఉండి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు లిఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు నాంపల్లి మర్రిగూడ మండల కన్వీనర్లు ఏదుళ్ళ సునీత ఏర్పుల పద్మలిమిషన్ భగీరథ కార్మికులు గ్యారకాశయ్య రామావత్ మోతీ నాయక్ దండిగా మల్లేష్ జార యాదయ్య సుంకర యాదయ్య బుష్పాక యాదగిరి పూల శివ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

### వివిధ వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్లాక్ టవర్, హమాలీ సంఘం, వేపూరిగేరి, కొమ్ముగేరి, పుట్నాలబట్టి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణనాథులకు పూజలు చేశారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై ఆ భగవంతుడి చల్లని దీవెనలు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వివిధ వినాయక మండపాలను సందర్శించిన సందర్భంగా మండపాల కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, స్థానిక నాయకులు, మండపాల నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై ప్రశ్నించడం మా హక్కు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టుకు నిరసనగా ఆందోళన.. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):



జూరాల ప్రాజెక్టు వద్ద రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్తున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావును జడ్చర్ల వద్ద పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్న ఘటనను నిరసిస్తూ బీజేపీ శ్రేణులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్. బాల త్రిపుర సుందరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు పరిధిలో సాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను తెలుసుకోవడం ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై ప్రశ్నించడం తమ హక్కు అని, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, జూరాల ఆయకట్టు రైతులకు అవసరమైన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల నైపుణ్యాలను ఆదాయ మార్గాలుగా మలచుకోవాలి:

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):



మహిళలు తమలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకుని, ఒకరికొకరు సహకరించుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని 'మహబూబ్‌నగర్ ఫస్ట్' స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను కలెక్టర్ సందర్శించి, మహిళలకు అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా అమలు చేస్తున్న యెన్నం హెల్త్ కిట్, హెల్త్ కార్డు, క్యూఆర్ కోడ్ డిజిటల్ బుక్స్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు, మెడికల్, ఈ ఏ పి సి ఈ టీ ప్రవేశ పరీక్షలకు నిర్వహిస్తున్న పయనీర్, ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ వంటి కార్యక్రమాలతో పాటు మహిళల కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో విద్యార్థినులు రూపొందించిన వివిధ కళారూపాలు, ప్రాజెక్టులు, ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు. వాటిని అభినందించారు.

# పంట మద్దతు ధర కోసం 'ఫార్మర్ రిజిస్ట్రీ' తప్పనిసరి

**- వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్**



**ఆత్మకూరు (ఎం),సెప్టెంబర్ 22, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో రైతులు తాము పండించిన పంటలకు మార్కెట్‌లో మద్దతు ధర పొందడానికి 'ఫార్మర్ రిజిస్ట్రీ'లో వివరాలు నమోదు చేసుకోవడం తప్పనిసరి అని వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి అశోక్ కుమార్ తెలిపారు. 2026 ఆగస్టు 13 నాటికి భూమి రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులు, ఈ నెల 30వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు పూర్తయిన రైతులకు 11 అంకెల విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య (యూనిక్ ఫార్మర్ ఐడీ) కేటాయించబడుతుందని ఆయన తెలిపారు. ఈ గుర్తింపు సంఖ్య ద్వారా రైతు మరియు భూమి వివరాలను డిజిటల్‌గా అనుసంధానం చేస్తారని, దీనివల్ల మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువుల పంపిణీ, పి.ఎమ్‌-కిసాన్, రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ, పంట బీమా, పంట నష్టపరిహారం వంటి ప్రభుత్వ పథకాలు మరియు సేవల ధ్రువీకరణ సులభతరం అవుతుందన్నారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు వెంటనే సమీపంలోని మీ-సేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతువేదికను సంప్రదించాలి. నమోదు సమయానికి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబరు వెంట తీసుకురావాలని అధికారి కోరారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ ఆధార్ సంఖ్యను ఉపయోగించి రైతు గుర్తింపు సంఖ్య స్థితిని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.




# నేడు సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పర్యటన

**- రూ.55 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**



**తుంగతుర్తి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఉదయం 7:45 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో బయలుదేరి మంత్రి 8:15 గంటలకు తిరుమలగిరి మండలానికి చేరుకోనున్నారు.... అనంతరం తన స్వగ్రామమైన తాటిపాములలో రూ.7 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పాఠశాలల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బిక్కెరు వాగు వద్ద రూ.16 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చెక్‌డ్యామ్, బ్రిడ్జి పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. తదుపరి యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని ఎమ్మెల్యే మందుల సామేలు స్వగ్రామం ధర్మారం గ్రామంలో రూ.32 కోట్ల వ్యయంతో పూర్తయిన చెక్‌డ్యామ్‌లను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హరీశ్‌రావుపై విమర్శలు చేస్తే సహించం!

**- అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలె-**
**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య**



**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-** మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిలపై కాంగ్రెస్ నేతలు అనవసర విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ మోటకొండూరు మండల అధ్యక్షుడు బోట్ల యాదయ్య హెచ్చరించారు. మంగళవారం మోటకొండూర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోట్ల యాదయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలేరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై జీవోలతో సహా సైదాపురంలో బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. ఇటీవల హరీశ్‌రావు సమావేశానికి వచ్చిన అనూహ్య స్పందన, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలను చూసి అధికార పార్టీ నాయకులు ఆందోళనకు గురవుతున్నారని విమర్శించారు. మోటకొండూర్ మండల ఏర్పాటు, ఎంఆర్ఓ, ఎండీఓ కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ భవనాల మంజూరులో సునీతా మహేందర్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. నియోజకవర్గంలో 24 గంటల విద్యుత్, వైద్య సదుపాయాలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. ప్రస్తుత అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు స్వార్థ ప్రయోజనాల కోసం భూకబ్జాలు, మట్టి, ఇసుక దందాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను పరిశీలించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అక్రమాలకు పాల్పడితే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కర్రె వెంకటయ్య,రాష్ట్ర నాయకుడు భైరోజు వెంకటాచారి, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ బీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, నాయకులు పన్నాల అంజిరెడ్డి, ఎగిడి కృష్ణ, బురాన్, ఎర్ర మల్లేష్, భూమండ్ల యాదయ్య, బాల్ద లింగం, బుగ్గ నాగరాజు, బోట్ల మహేష్, ఏకు చంద్రారెడ్డి, గాజుల దామోదర్, మల్గా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే సామేలు రాక



**తుంగతుర్తి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని ధర్మారం బిక్కెరు వాగులో నిర్మించిన చెక్ డ్యాంల ప్రారంభానికి ముఖ్య అతిథిగా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరవుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతమైన సమాజం



**వలిగొండ: సెప్టెంబర్ 22 ( వార్తా వేదిక సూర్య ):** గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే రక్తహీనతను నివారించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఐసిడిఎస్ వలిగొండ సెక్టర్ సూపర్వైజర్ పారిజాత, వలిగొండ అంగన్వాడి టీచర్ బాలవిజయ అన్నారు. పోషణ మాసం ఉత్సవాల్లో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ -2 కేంద్రంలో మంగళవారం పోషకాహార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, మొలకెత్తిన గింజలు, గుడ్లతో ప్రత్యేక ఆహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఏయే ఆహార పదార్థాల్లో ఎలాంటి విటమిన్లు, పోషకాలు ఉంటాయో వివరించారు.పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మంచి పోషక విలువలు ఉండే సమతుల ఆహారం ప్రతిరోజు తీసుకోవాలని, సమతుల ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి, పిల్లల ఎదుగుదల గురించి, వారి మేధో వికాసం గురించి వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా అనేక రోగాలను దూరం పెట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# అంగన్ కా ఉత్సవ్' సన్నాహక సమావేశం

**- జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమం**

**- పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర**



**యాదాద్రి భువనగిరి /వార్త వేదిక సూర్య:-** యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'అంగన్ కా ఉత్సవ్' కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో.. సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను విజయవంతం చేయడంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన బాధ్యతలు, ఏర్పాట్లపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా నాయకులు బూరుగు రాణి, బండారి స్వర్ణలత, కుమ్మరిండ్ల లక్ష్మి, లక్కాకుల మాధవి, చామకూరి చిత్రలేఖ, మహాలక్ష్మి, అంజమ్మ, మహేశ్వరి, ప్రేమలత, విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పహాడినగర్‌లో ఏళ్ల సమస్యకు పరిష్కారం

**- శక్తి పోల్‌పై నూతన ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు.. కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 22 ,వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ 30వ వార్డు పహాడినగర్ ప్రధాన కూడలిలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న వీధి దీపాల సమస్యకు పరిష్కారం లభించింది. జగదేవ్‌పూర్ మెయిన్ రోడ్డుపై ఉన్న శక్తి పోల్‌పై నూతన ఎల్ఈడీ లైట్లను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. పహాడినగర్ ప్రధాన ప్రవేశ మార్గం వద్ద లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన 30వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్ మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. అలాగే గత రెండు కౌన్సిల్ సమావేశాల్లోనూ ఈ సమస్యను ప్రస్తావించి పరిష్కరించాలని కోరారు. స్పందించిన అధికారులు శక్తి పోల్‌పై ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లయిక్ అహ్మద్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 30వ వార్డును అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. వార్డులో వీధి దీపాల సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. శక్తి పోల్‌పై లైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో పాటు మున్సిపల్ అధికారులకు కౌన్సిలర్ లయిక్ అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుద్యోగ భృతి అమలు చేయాలి

**- రాజీవ్ యువ వికాసం పథకాన్ని తక్షణమే అమలు చేయాలి**

**- గంజాయిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి: డీవైఎఫ్ఐ**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 22 ,వార్త వేదిక సూర్య :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని తక్షణమే అమలు చేయడంతో పాటు డ్రగ్స్, గంజాయి వినియోగం, సరఫరాపై అవగాహన సదస్సులు నిర్వహించి నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కవిడే సురేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో గడ్డం వెంకటేష్ మాట్లాడారు. దేశ అభివృద్ధిలో యువత సామర్థ్యాన్ని వినియోగించుకునే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులో లేక నిరుద్యోగ యువత భవిష్యత్తుపై ఆందోళన నెలకొంటోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీ అమలుపై ప్రభుత్వాన్ని యువత ప్రశ్నిస్తోందని వెంకటేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలుడీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సరఫరా పెరుగుతోందని, యువతను వాటి బారినుంచి కాపాడేందుకు ప్రభుత్వం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు సూచించారు. డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అక్టోబర్ 2న చలో ఢిల్లీనిరుద్యోగ సమస్యలు, ఉద్యోగాల భర్తీ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ అక్టోబర్ 2న 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీవైఎఫ్ఐ నాయకులు తెలిపారు. కార్యక్రమానికి నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.డి. సలీం, జిల్లా ఉపాధ్యక్షులు వనం రాజు, శానగొండ రాము, జిల్లా సహాయ కార్యదర్శులు మొరిగాడి పృథ్వి, చుక్క రజినీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, మద్దెబోయిన సుందరయ్య, దుబ్బాక జగన్, గండని లక్ష్మీపతి, రేగోటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణ పనులు శరవేగం



**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 22, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోని పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవన ఆవరణలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిర్మాణ పనులను చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షుడు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ... చేనేత సంఘ సభ్యుల సహకారంతో, పద్మశాలి జాతిపిత, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, వారి విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసుకుని నిత్యం స్మరించుకోవడం తమ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు ఏలూరి సుదర్శన్, కోశాధికారి సాయిని పురుషోత్తం, డైరెక్టర్లు గుర్రం మల్లేష్, వట్నాల వెంకటేష్, ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు, రాపోలు శ్వేత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందించాలి

**- మంటలు చెలరేగి కార్మికులు అస్వస్థతకు గురైనా పట్టించుకోరా**

**- ఎం ఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి**



**ఆలేరు మున్సిపల్ టౌన్ 22సెప్టెంబర్ వార్త వేదిక సూర్య :** పారిశుద్ధ్య కార్మికుల భద్రత కోసం వెంటనే రక్షణ కిట్లు అందించాలని సీపీఐ(ఎం) ఆలేరు పట్టణ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆలేరు పట్టణంలో బ్లీచింగ్ సున్నం మిక్స్ చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పలువురు పారిశుద్ధ్య కార్మికులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస రక్షణ పరికరాలు లేకపోవడం ఆందోళనకరమన్నారు. బ్లీచింగ్ సున్నం, ఇతర రసాయన పదార్థాలతో పనిచేసే సమయంలో మాస్కులు, గ్లౌజులు, కళ్లద్దాలు, రక్షణ దుస్తులు తదితర భద్రతా సామగ్రిని అందించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందన్నారు. కార్మికులు అస్వస్థతకు గురైన ఘటనపై మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు పూర్తి స్థాయి రక్షణ కిట్లు అందించడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఇక్బాల్ డిమాండ్ చేశారు

# న్యాయవాదుల సంక్షేమం కోసం నేడు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా

**- కోర్టు కాంప్లెక్స్‌ల ఎదుట ఆందోళన.. పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**

**- ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి పిలుపు**



**రామన్నపేట, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య).** : న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన ప్రధాన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టు కాంప్లెక్స్‌ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి తెలిపారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం రామన్నపేటలో నిర్వహించిన ఐలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15, 16 తేదీల్లో కేరళలోని ఎర్నాకుళంలో జరిగిన ఐలు జాతీయ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు**

- కేంద్ర న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం--2001ను సవరించి, న్యాయవాది మరణం లేదా పదవీ విరమణ సందర్భంలో రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలి.
- న్యాయవాదులకు రూ.5 లక్షల వైద్య సహాయం కల్పించాలి.
- జూనియర్ న్యాయవాదులకు కనీసం ఐదేళ్లపాటు నెలకు రూ.10 వేల స్టైపెండ్ మంజూరు చేయాలి.

ఈ డిమాండ్ల సాధన కోసం చేపట్టే ధర్నాలో న్యాయవాదులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని వెంకట్‌రెడ్డి కోరారు. సమావేశానికి ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య అధ్యక్షత వహించగా, జిల్లా నాయకులు యాదాసు యాదయ్య, గడ్డం నరసయ్య, అంకం నరేష్, కిరణ్‌కుమార్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ సవరణ సాధనకై పోస్టర్ ఆవిష్కరణ



**అడ్డగూడూర్, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య)** రోస్టర్ సవరణ సాధనకై మాల విద్యార్థి, ఉద్యోగ, నిరుద్యోగుల సభ ఉస్మానియా యూనివర్సిటీలో అక్టోబర్ 4న నిర్వహించబోతున్న సందర్భంగా మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, మాల సంఘాల విద్యార్థి జేఏసీ చైర్మన్ మాదాస్ రాహుల్ గార్ల ఆదేశాల మేరకు అడ్డగూడూర్ మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లి గంగయ్య, ఉప్పల సైదులు, ఎలిజాల ప్రవీణ్, నీలం ప్రవీణ్ కుమార్, కురిమిళ్ళ కరుణాకర్, గండమల్ల శ్రీకాంత్, ఎలిజాల ప్రవీణ్, ఎలిజాల ప్రశాంత్, పెరుమాండ్ల సతీష్, బోడ ప్రేమ్ కుమార్ పాల్గొని అక్టోబర్ 4 న జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 125 || బుధవారం సెప్టెంబర్, 23, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# నిమజ్జనానికి భువనగిరి సిద్ధం!

- భక్తుల భద్రతే ప్రథమ ప్రాధాన్యం.. సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 22, వార్త వేదిక సూర్య**

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు భువనగిరి మున్సిపల్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. భువనగిరి చెరువు కట్ట వద్ద చేపట్టిన ఏర్పాట్లపై మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కౌన్సిల్ సభ్యుల సమక్షంలో వివిధ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్, మత్స్య, వైద్య ఆరోగ్య, పోలీసు తదితర శాఖల అధికారులు సమావేశానికి హాజరై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. చెరువు కట్ట వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతకు పెద్దపీట వేస్తూ చెరువు కట్ట పరిసరాల్లో పారిశుద్ధ్యంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిమజ్జనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు.

నిమజ్జన ప్రాంతంలో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు అవసరమైన సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు. పోలీసు అధికారులు. మున్సిపల్ అధికారులకు వివిధ పార్టీ కౌన్సిలర్లు. నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** పార్టీలకు అతీతంగా సర్పంచ్ లు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు స్పష్టం చేశారు. మంగళవారం యాదాద్రి బోనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుందని గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ముందుగా సర్పంచ్ లను సన్మానించారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో శంకరయ్య తాహసీల్దార్ శేషగిరిరావు ఆయా శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి ఎమ్మెల్యేను కలిసిన జ్యోతి

**మోత్కూరు, సెప్టెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ను దాచారం సర్పంచ్ కర్నే జ్యోతి మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కలిశారు. ఈ సందర్భంగా దాచారంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న పలు అభివృద్ధి ప్రజా సమస్యలపై చర్చించారు. ప్రధానంగా ఒడిశేదు నుండి దాచారం వరకు ఉన్న రహదారిని బీటీ రోడ్డుగా మార్చాలని, 22 ఏ పరిధిలో ఉన్న భూములు, ఇళ్ల వివరాలు, దాచారం నుండి ఉప్పలంచ వెళ్ళే మార్గంలో ఉన్న కల్వర్టు నిర్మాణం, మరమ్మత్తులు చేయాలని ఆమె ఎమ్మెల్యేకు విన్నవించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 273లో ఉన్న భూముల వివరాలు, భూమి విస్తీర్ణం, లబ్ధిదారుల సంఖ్య, సంబంధిత ఫోన్ నెంబర్ల వివరాలను సేకరించి అందించాలని, అర్హులైన భూ యజమానులకు పట్టాలు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన ఆమె వెంట ఆ గ్రామ ఉపసర్పంచ్ భీమన బోయిన అయిలయ్య, మాజీ ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మ, వార్డు సభ్యులు మర్రి విగ్నేశ్వరి, లింగయ్య, ఇట్టబోయిన కృష్ణ అంతటి సబిత,సూరారం పరుశరాములు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు సూరారం నవీన్ మహేందర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూరు, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య);** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని పాటిమట్ల గ్రామ సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి అన్నారు. మండలంలోని పాటిమట్లలో హైదరాబాద్ లోని సూరారం చెందిన మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ,మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు హరి ప్రసాద్ ,శ్రియ,శ్రీక్షిత పాల్గొన్నారు.



## గణేశునికి ప్రత్యేక పూజలు

**మోత్కూరు, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పనక బండ గ్రామంలో బీమా సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ఏడో వార్డు సభ్యులు మంగళవారం పైళ్ళ మహాలక్ష్మి సతీష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పైళ్ల మంజుల, శరణ్య, క రాములమ్మ, రాదరపు పార్వతమ్మ, అంజయ్య, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, సెప్టెంబర్ 22 ( వార్త వేదిక సూర్య ):** ఇటీవల మోత్కూరు పట్టణానికి చెందిన ఎడ్ల శేఖర్ ఆకాల మృతిచెందారు. ఆయన ఆకాల మృతి పట్ల మిత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ కుటుంబ సభ్యులకు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర యూత్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు పురుగుల వెంకన్న,అధ్యక్ష ,కార్యదర్శులు బత్తిని శ్రీశైలం,పయ్యావుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తాడూరు నరేందర్, ప్రచార కార్యదర్శిలు ఎడ్ల నరేందర్, ఇక్కిరి నాగరాజు,కోశాధికారి ఏలే నగేష్,సభ్యులు కొయ్యలకారి వెంకన్న,గొడిశాల శ్రీను, మసురం వెంకన్న,కట్టెకోల మహేష్,కొయ్యలకారి నవీన్,యాకుబ్ అలీ ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన స్వర్ణగిరి

- మేళతాళాల మంగళధ్వనులు.. భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా

**తిరువీధి సేవ, స్వర్ణగిరి,**

**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 22 ,వార్త వేదిక సూర్య :** ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి తిరువీధి ఉత్సవం మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారిని మాడవీధుల్లో శోభాయమానంగా ఊరేగించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. మేళతాళాలు, మృదంగాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన తిరువీధి సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి ఉత్సవమూర్తి మాడవీధుల్లో విహరిస్తుండగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గోవిందా.. గోవిందా" అంటూ నామస్మరణ చేశారు. దీంతో స్వర్ణగిరి ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. స్వామివారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులు పూజలు, ప్రార్థనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తిరువీధి ఉత్సవాన్ని పురస్కరించుకుని మాడవీధులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్వామివారి ఆశీస్సులు పొందిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు.





## పిడుగు పాటుకు మహిళ మృతి

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 22 (వార్తా వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధి లోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన సింగారి పద్మ (వయసు 45 ) వ్యవసాయ భూములో పని చేయుచుండగా అకాల వర్షం పిడుగు పాటుకు చెట్టు కింద ఉన్న ఆమె అక్కడికక్కడనే మరణించినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



## ఊదరి దశరథకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**వలిగొండ, సెప్టెంబర్ 21,(వార్తా వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊదరి దశరథ మంగళవారం పరమపదించడం జరిగింది. ఈ సందర్భంగా గోపరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆయన యొక్క భౌతిక దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా పార్టీ వారికి అండగా ఉంటుందని పార్టీ నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృధ్వి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, చిల్లర స్వామి, కోమటిరెడ్డి మల్లారెడ్డి, సలిగంజి బిక్షపతి, సంగిశెట్టి రమేష్, వార్డు మెంబర్ నీలం నరేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అయిలన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

- మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్

**ఆలేరు మున్సిపల్ టౌన్ 22సెప్టెంబర్ వార్త వేదిక సూర్య :** ఆలేరు, ..ఎమ్మెల్యే బీర్ల అయిలన్నపై విమర్శలు చేసే నైతిక స్థాయి కల్లూరి రామచంద్రారెడ్డికి లేదని మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష ఆదరణ పొంది సుమారు 50 వేల ఓట్లతో విజయం సాధించిన బీర్ల అయిలన్నను విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్మి వేసినట్టేనని వ్యాఖ్యానించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎమ్మెల్యే బీర్ల అయిలన్నకు బ్రహ్మరథం పడుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆదరణ పొందుతున్న నాయకుడిపై తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా రాజకీయంగా ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. గతంలో జడ్పీటీసీగా పోటీ చేసి ఓటమి చెందిన విషయాన్ని గుర్తు పెట్టుకుని, ప్రస్తుతం తన రాజకీయ స్థానం ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని పిక్క శ్రీనివాస్ సూచించారు. ముందుగా సొంత పార్టీలో తన స్థానం, ప్రజల్లో తనకు ఉన్న ఆదరణను ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలన్న ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో విజయం సాధించడం కొందరికి జీర్ణించుకోవడం లేదని పిక్క శ్రీనివాస్ ఆరోపించారు. అందుకే ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా జీవితంలో ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు విమర్శలకే పరిమితమవుతున్నారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బీర్ల అయిలన్నకు ప్రజల మద్దతు కొనసాగుతుందనే భయంతోనే కొందరు ఇప్పటి నుంచే విమర్శలకు దిగుతున్నారని పిక్క శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గానికి అభివృద్ధి పనులు తీసుకురావడం, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయడమే ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు. ఎమ్మెల్యే అయిలన్నను విమర్శించడంపై సమయాన్ని వృథా చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తర్వాత ఎన్ని విమర్శలు చేసినా ప్రయోజనం ఉండదని అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల అయిలన్నకు అండగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిక్క శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజల తీర్పును అవమానించేలా వ్యవహరించకుండా ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన కోరారు.



## వినాయక నిమజ్జన ఏర్పాట్లపై ఇంచార్జీ కలెక్టర్ పరిశీలన

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచన

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 22 ,వార్త వేదిక సూర్య :** వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని పెద్ద చెరువును ఆయన సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్ తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, క్రేన్ల సహాయంతో ప్రశాంత వాతావరణంలో విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. చెరువు వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన చోట బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని భాస్కర్ రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ ప్రకాష్ రెడ్డి, డీఈతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**